నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 29 నవంబర్ 2023 : పేజీలు 13

## వామ్మో..ట్రాక్టర్ గడ్డి రూ 8వేలా



- పశు గ్రాసానికి పెరిగిన గిరాకీ..
- వామ్మో అంటున్న రైతులు

**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** పశు గ్రాసానికి రోజు రోజు కు గిరాకీ పెరుగు తోంది. జిల్లాలో ఈ ఏడాది వర్షాలు పడక పోవడం వలన రైతులు వరి పంట సక్రమంగా పెట్టకపోవడంతో అన్నమయ్య జిల్లాలోని పలుచోట్ల గడ్డి కొరత పెద్ద సమస్యగా ఉందని పశు గ్రాస రైతులు వాపోతున్నారు. ఈ పశు గ్రాసాన్ని అన్నమయ్య జిల్లా లోని

మిగతా 2లో

## సాంప్రదాయాలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం

- సిరిబండి రాకపోకలపై సాధ్య సాధ్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయరామరాజు



**పులివెందుల మేజర్ న్యూస్ :** ఆచారసాంప్రదాయాలను పరిరక్షించే విధంగా ఎవరి మనోభావాలను దెబ్బతీయకుండా ఉండే చర్యలను కచ్చితంగా చేపడుతామని జిల్లా కలెక్టర్‌విజయరామరాజు పేర్కొన్నారు మంగళవారం పులివెందుల నియోజ కవర్గ పరిధిలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను అధికారులతో కలిసివారుపర్యవేక్షించారు అదే విధంగా పులివెందుల పట్టణ పరిధి లో గత కొద్ది కాలంగా పలు వివా దాలకు నిలయంగా మారినటువంటి పాత సంత మార్కెట్ నందు గల సిరి మాన్ రహదారికి సంబంధించి ఇటీవల కాపు సంఘ నేతలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటికి సంబంధించినటువంటి విషయాలను మంగళవారం వారు క్షేత్రస్థాయిలో సిరి మాను సాధ్య సాధ్యాలను స్వయంగా పరిశీలించి గతంలో ఉన్నటువంటి ఆచార సాంప్రదా యాలు కొనసాగే విధంగా సిరిమాను రహదారుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సాంప్రదా యాలను కొనసాగే

మిగతా 2లో

### వ్యవసాయ,గృహ రంగం అవసరాలు తీర్చనున్న
## విద్యుత్ ఉపకేంద్రాలు



వ్యవసాయ గృహ రంగం అవసరాలు తీర్చడంతోపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందేందుకు 132-33 కెవి విద్యుత్ ఉపకేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ మిషన్ కార్పోరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గాలివీడు టి.సుండుపల్లి మండలాలలో నూతనంగా నిర్మించిన రెండు 132-33కేవీ విద్యుత్తు ఉప కేంద్రాలు సంబంధిత లైన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు.

- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్
- రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి
- వ్యవసాయ రంగానికి పగటిపూట తొమ్మిది గంటలు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మిగతా 2లో



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** ఈ సందర్భంగా గాలివీడులో నూతనంగా నిర్మించిన 132-33కేవీ విద్యుత్తు ఉప కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఏమ్మేల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జేసిఫర్మన్ అహ్మద్ ఖాన్, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, ఎంపిపి చల్లా పద్మావతమ్మ, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రివర్చువల్‌కార్యక్రమం ముగి సిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కలెక్టర్ మాట్లాడుతూ గాలివీడులో రూ. 28.44 కోట్లు, అలాగే టి.సుండు పల్లిలో రూ. 28.35 కోట్ల

## పర్మిషన్ ఇచ్చారు...శుభ్రత మరిచారు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని దీపావళి పండుగకు ముందస్తుగా మండలంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయడానికి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని అనుమతులు మంజూరు చేసిన విషయం పాఠకులకు తెలిసినదే కానీ తరువాత అక్కడి ప్రాంతమంతా చెత్తాచెదారంతో నిండిపోయి అపరిశుభ్రతకు నిలయంగా మారింది టపాసులు దుకాణాలకు సంబంధించి మెటీరి యల్ కావడం వాటిలో ప్రజలకు హాని చేసే వస్తువులు ఉంటాయి అలాంటి వాటిని అన్నింటిని ఆ ప్రదేశంలో లేకుండా చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉంది అధికారుల నిర్లక్ష్యం చిట్వేలలో

మిగతా 2లో

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం...

- తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం...
- బి.కొత్తకోటలో టీడీపీ, జనసేన, పార్టీల ఆత్మీయ సమావేశం
- తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్

**బి.కొత్తకోట మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమం సాధ్య మని తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని బెంగుళూరు రోడ్డు లోని షాదీ మహల్ లో తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, నాయకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో తంబళ్లపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి



మిగతా 2లో



**కడప మేజర్ న్యూస్ :** ఈ నెల 30న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నగర పర్యటన నేపథ్యంలో సుప్రసిద్ధ పెద్ద దర్గా వద్ద, విమానాశ్రయం వద్ద జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజుతో కలిసి చేపట్టాల్సిన ముందస్తు భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, సిబ్బంది కి దిశానిర్దేశం చేశారు.భద్రతను కట్టుదిట్టం చేయాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ వెంట ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌యు. వెంకటకుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## వామ్మో..ట్రాక్టర్ గడ్డి రూ 8వేలా

రాయచోటి రాజంపేట రైల్వే కోడూరు పీలేరు మదనపల్లి తంబలపల్లి నియోజక వర్గం లలో కూడా పశువుల గడ్డి దొరకడం లేదని అక్కడక్కడ బోరు బావుల కింద సాగు చేసిన గడ్డి కాస్తో.కూస్తో..ఉండగా ఆ గడ్డి దరలు ఆకాశాన్ని అంటుతు న్నాయని రైతులు చెబుతున్నారు. ట్రాక్టర్ గడ్డిని 8,000 నుంచి 9000 వరకు కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. అదే వరి పంట తాము సాగు చేసి నప్పుడు ట్రాక్టర్ రూ 3000నుంచి 4000 మాత్రమే ఉండేదని కొందరు రైతులు చెబుతున్నారు. ఇలా ఐతే తాము పశువులను ఏమి పెట్టీ పోసించాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది లో వర్షాలు పడకుండా ఇలాగే కరువు తో ఉన్నట్లయితే పశు పోషణ తో పాటు తమ పోషణ కూడా ఇబ్బందికరంగా ఉంటుందని పలు గ్రామాల్లోని రైతులు చెబుతున్నారు. పశు పోషణతోనే తమ ఇంటి అవసరాలతో పాటు తమ పిల్లల చదువులకు కూడా అందులోనే జీవనం కొనసాగించేవారని ప్రస్తుతం వర్షాలు లేకపోవడం వలన చెరువులు కుంటలు ఎండిపోయి పంటలు చేయలే ని స్థితిలో ఉన్నామని అంటున్నారు. దీంతో అక్కడక్కడగా ఉన్న పశువుల యజమానులు తాము గడ్డి కొనుగోలు చేయలేక పోతున్నామని దీంతో పసు పోషణ భారం అవుతుందని వాపోతున్నారు

## వ్యవసాయ, గృహ రంగం అవసరాలు తీర్చనున్న విద్యుత్ ఉపకేంద్రాలు



వ్యయంతో నూతనంగా 132-33కేవీ విద్యుత్తు ఉప కేంద్రం మరియు సంబంధిత లైన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గాలివీడు, టి. సుండుపల్లి ప్రాంతాలలో అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ, గృహరంగం అవసరాలను ఈ 132-33 కెవి విద్యుత్ ఉపకేంద్రాలు తీర్చుటకు అవకాశం ఏర్పడిందన్నారు. గాలివీడు విద్యుత్ ఉపకేంద్రం ద్వారా గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాలు, టి.సుండుపల్లి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా టి సుండుపల్లి, సంబేపల్లి, వీరబల్లి మండలంలోని కొన్ని ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాయచోటి ఎమ్మెల్యే గడిగోడ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు లక్ష్యంగా వ్యవసాయ రంగానికి పగటిపూట తొమ్మిది గంటలు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కాలుష్యం లేని విద్యుత్ ఉత్పత్తిని సాధించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. 132 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు ద్వారా గృహ మరియు ఇతర రంగాలకు మెరుగైన విద్యుత్తును అందించే అవకాశం ఏర్పడిందన్నారు. లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం తోపాటు విద్యుత్ సరఫరా లో నష్టాలు మరియు అంతరాయాలు తగ్గుతాయని చెప్పారు. అనంతరం ఉప కేంద్రం అవరణలో ఏర్పాటు చేసిన గాలివీడు, టి. సుండుపల్లి 132-33కేవీ విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, స్థానిక ఏమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ బాబు రాజేంద్ర, ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఈఈ అచ్యుత రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సోలార్ పవర్ డిఈఈ శివశంకర్ నాయుడు, తాసిల్దార్ దైవాదీనం, ఎంపీడీవో శేఖర్ నాయక్, విద్యుత్ శాఖ సిబ్బంది,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ ఇచ్చారు శుభ్రత మరిచారు

ప్రస్ఫుటంగా కనబడుతుంది పర్మిషన్ ఇచ్చిన రెవెన్యూ శాఖ వారి క్లీన్ చేయాలా లేక పోలీస్ డిపార్ట్మెంట్ వారా ఫైర్ డిపార్ట్మెంట్ వార ప్రజలకు అర్థం కావడం లేదు చివరకు ఉన్నత అధికారులు చొరవ చూపి ఎవరు దానికి బాధ్యులు వారిని తక్షణమే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం...



కార్యక్రమాలు నిర్వహించామని, నాటి నుంచి నేటి వరకు ప్రజా ఆదరణ పొందుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జాతీయ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఇటీవల చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం ద్వారా మహిళలు లబ్ధి పొందే రకంగా ఏర్పాటు చేశారని ఆయన కొనియాడారు. టీడీపీ, జనసేన పార్టీలను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పరిపాలన అందించడానికి జనసేన సైనికులు సిద్ధంగా ఉండాలని, అదే స్ఫూర్తితో మన ప్రియతమ నేత జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేలా, ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా పార్టీని స్థాపించారని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయ సమావేశం నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పి, తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గ పరిశీలకులు గురువారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్లు నారాయణస్వామి రెడ్డి, ఆనంద రెడ్డి, పాలగిరి సిద్దా, రెడ్డప్ప రెడ్డి, వెంకట రమణ, సురేంద్ర, నియోజకవర్గ ఫోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఈశ్వరప్ప, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మొటుకు శివ, టీడీపీ నాయకులు ఎండి మస్తాన్, బంగారు వెంకటరమణ, దేవరింటి కుమార్, కనకంటి ప్రసాద్, సుకుమార్, షమీవుల్లా, చాకనా రాజా, శివానంద, హరి, శ్రీనివాసులు, కుడుం రంజిత్ కుమార్, కుడుం శరత్ కుమార్, దేవుడు నాగరాజు, ఆనంద్, పీటీఎం జనసేన మండలాధ్యక్షుడు శంకర్, జనసేన పార్టీ నాయకులు నాగరాజు, అమరనారాయణ, సుభాషిని, సాయినాథ్, మధు, టీడీపీ, జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి నూతన పాలసీ జీవన్ ఉత్సవ్ నేటి నుంచే

సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్



**కడప సిటీ మేజర్ న్యూస్ :** నవంబర్ 29 నుంచి జీవన్ ఉత్సవ్ పాలసీని ఎల్ఐసి ప్రారంభిస్తున్నదని, ప్రజలు ప్రత్యేకించి ఆధునికయువతరం దీనిని ఆదరించాలని ఎల్ఐసి కడప సీనియర్ డివిషనల్ మేనేజర్ కె. గిరిధర్ ఒక పత్రిక ప్రకటనలో పిలుపునిచ్చారు. 90 రోజుల వయసున్న శిశువు నుంచి 65 సంవత్సరాలు వయసున్న వ్యక్తి వరకు ఈ పాలసీ తీసుకోవచ్చని అన్నారు. ప్రీమియం చెల్లింపు కాలం తక్కువ ఉండాలని కోరుకునే వారికి ఇది ఉపయుక్తమైన పాలసీ అని అన్నారు, ఈ కాలాన్ని ఐదు సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల వరకు ఎంచుకోవచ్చు అని అన్నారు. సాఫ్ట్వేర్ లాంటి ఆధునిక యువతకు ఇది ఆకర్షణీయమైన పాలసీ అని అన్నారు. కనిష్ట భీమా మొత్తం ఐదు లక్షలని, గ్యారంటీడ్ అడిషన్స్ ఈ పాలసీ ప్రత్యేకత అన్నారు. పాలసీ నడుస్తున్న కాలంలో సర్వైవల్ బెనిఫిట్స్, పాలసీదారుడు మరణిస్తే డెత్ బెనిఫిట్ చెల్లించడం జరుగుతుందని అన్నారు.

## సాంప్రదాయాలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం



విధంగా చూస్తామని కాపు సంఘ నాయకులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో మాధవ కృష్ణారెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి వైస్ చైర్మన్ హాఫీజ్, కమిషనర్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ,పార్నపల్లికిషోర్,కొండలరావు, పురుషోత్తం డేనియల్, కాపు సంఘ అధ్యక్షుడు గూడూరుప్రసాద్,కాపుసంఘసభ్యులు కడియాలలక్ష్మీనారాయణ, సోపాల వీర, బండల మురళి, యారవ వెంకట సుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్,ఇతరవైకాపానాయకులు పాల్గొన్నారు

## మిథున్ రెడ్డి ని కలిసిన యూత్ లీడర్ సాయి చరణ్



ఎంపీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న సాయి చరణ్ రెడ్డి

**కలికిరి మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని, కలికిరి వైసిపి యూత్ లీడర్ సాయి చరణ్ రెడ్డి అతని బృందం మంగళవారం తిరుపతిలో తన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్చాలు అందించి కలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలికిరి మండ లంలో పలు అభివృద్ధి కార్యక్ర˘మాల కొరకు సంభాషించినట్లు తెలిపారు. వైసీపీ యువ కార్యకర్తలకు అన్ని విధాల సహాయం చేయాలని మిథున్ రెడ్డి ని కోరాము అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు సముచిత స్థానం కల్పించాలి...

– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు



**బి. కొత్తకోట, మేజర్న్యూస్ :** బీసీలకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు పేర్కొన్నారు. మంగళవారం బి. కొత్తకోట నగర పంచాయతీలోని మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు నివాసంలో ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర స్థాయిలో బీసీలకు అన్ని రకాలుగా ఆదుకోవాలని, అలాగే బీసీ వర్గాలకు రాజకీయంగా ఉన్నత స్థాయి కల్పించాలని ఆయన కోరారు. బీసీల కులగణన జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం జరుగుతోందని, వారిని ఆదుకునే విధంగా జిల్లాకు మూడు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, నారాయణస్వామి రెడ్డి, ఎండి మస్తాన్, ఉదయ్, శరత్ కుమార్, రంజిత్ కుమార్, శీతోల్లపల్లి రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్య నేరం



**వల్లూరు మేజర్న్యూస్ :** బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని ఈ కార్యక్రమానికి పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని ఎస్ బి సి సి జిల్లా కోఆర్డినేటర్ కెతుర అన్నారు, మంగళవారం మండల పరిధిలోని కుమారు నిపల్లి గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ నడుం బిగించాలన్నారు, బాలికలను ఉన్నత చదువులు చదివించి వారి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు, ముఖ్యంగా గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు ఈ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండి వారికి సరైన వయసు వచ్చేంతవరకు వివాహాలు చేయకూడదు అన్నారు, ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శైలజ దేవి సచివాలయం మహిళా పోలీస్ ఆ గ్రామంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు..

# వక్ఫ్ ఆస్తులపై పోరాడే ఓ మైనార్టీ గొంతు మూగబోయింది

– గఫార్ భౌతిక కాయానికి నివాళులర్పించిన టిడిపి నేత సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ,మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ మైనారిటీ నాయకులు, షాహి జామియా మసీదు మాజీ అధ్యక్షుడు, మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ గఫార్ సాబ్ మృతి రాజకీయ మైనార్టీ విభాగానికి తీరని లోటు అని టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం గఫార్ సాబ్ భౌతిక కాయానికి సందర్శించి, నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులపై పోరాడే ఓ మైనారిటీ గొంతు మూగబోయిందని చెప్పారు. గఫార్ సాబ్ మొన్నటివరకు మైనార్టీ సంక్షేమం, మైనార్టీ అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన కొనియాడారు. షాహి జామియా మసీదు కమిటీ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో పట్టణ ముస్లిం మైనార్టీ పేద ప్రజలకు అనేక సేవా కార్యక్ర్ మాలు అందించారని ఆయన గుర్తు చేశారు. సుగవాసి ప్రసాద్ బాబు తో పాటు టిడిపి నేతలు ఇర్షాద్అలీ ఖాన్, ఖాదర్ హుస్సేన్, అఫ్రోస్, మన్నేరు రామాంజి, సీను తదితరులు నివాళులర్పించారు.

# పౌష్టికాహారం కిట్లు పంపిణీ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** టి.బి.ముక్త్ భారత్ అభియాన్‌లో బాగంగా పవర్ గ్రిడ్ సీఏఓ సీ. వెంకన్న, ఏఈ బి .నరేష్ కుమార్ సహకారంతో 352 మంది టి.బి.వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను (ఫుడ్ గ్రీన్స్) స్థానిక జిల్లా ఆసుపత్రి టి.బి యూనిట్ నందు జమ్మలమడుగు డివిజన్ ఇంచార్జి ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శివ ప్రసాద్ రెడ్డి డా. నజీర్ ,డా. మార్టిన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే టి.బిని గుర్తించి చికిత్స పొంది మంచి పౌష్టికాహారము తీసుకున్నచో టి.బి వ్యాధిని నిర్మూలించవచ్చని తెలియజేశారు. 2025 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించాలని ప్రతి లక్ష జనాభాకు 217 టీబీ కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. క్రమం తప్పక మందులను వాడాలని ఆరోగ్య సిబ్బంది సలహా సూచన లను పాటించాలని తెలిపారు. కామనూరు కల్లూరు రాజుపాళెంపీ.హెచ్.సీలలోక్షయవ్యాధిమందులు వాడుతున్న 352 మందికి ఫుడ్ గ్రీన్స్ పౌష్టికాహారం కిట్లు ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్‌వెంకటేశ్వర్లుటి.బి యూనిట్ సూపర్వైజర్ బి.రాజ రత్నం,కామనూరుసూపర్‌వైజర్ బి.ఏ.వర ప్రసాద్ కల్లూరుసూపర్‌వైజర్‌మాధవరెడ్డి రాజుపాళెం సూపర్ వైజర్ లక్ష్మినారాయణ యస్.టి.యస్ షేక్ హుస్సేన్ బాషా,టిబిహెచవిగురుప్రసాద్,సిద్దారెడ్డి, ఎల్.టి. విజయ్,ఎఫ్.సిచంద్ర,ఫౌజియసిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నతోనే సంక్షేమ పథకాలు.. అభివృద్ధి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** జగనన్నతోనే సంక్షేమ పథకాలు అమలుతోపాటు రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డిశంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మెర్వ కృష్ణయ్య యాదవ్, సచివాలయ కన్వీనర్ ఏమిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణం పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణం పల్లె గ్రామం కూడలి వద్ద వైసీపీ జెండా ను ఆవిష్కరించారు. మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటేకార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయాలన్నదే సీఎం జగనన్న లక్ష్యం అని తెలిపారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులుచిరాకిమహబూబ్ బాషా, వైకాపా నాయకులుఏమి రెడ్డి ఎల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్ :**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభయాన్ ఆయుష్మాన్ భారత్ పీఎం కిసాన్ ఉజ్వల గ్యాస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు రామాపురం మండలంలో ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా నల్ల గుట్ట పల్లె గ్రామ సచివాలయంలో మంగళవారం ప్రజలతో ముఖాముఖి ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక రకాలైన సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశ పెట్టిందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు ప్రధానంగా పెన్షన్లు పక్కా భవనాలు రైతులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందిస్తున్నారని అన్నారు. నల్లగుట్ట పల్లె గ్రామ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పేరుతో ఏర్పాటు చేసిన ఆరోగ్య పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు ఇండియన్ గ్యాస్ అధినేత సి వి సుబ్బారెడ్డి ఉజ్వల కనెక్షన్ కింద పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నామని అర్హులైన వారు తమ ఆధార్‌కార్డురేషన్‌కార్డు ఫోటోలు తీసుకొని ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్దకు వస్తే వాటిని పరిశీలించి అర్హులైతే వారికి ఉచిత కనెక్షన్ అందజేస్తామని ఇండియన్ గ్యాస్ అధినేత సివి సుబ్బారెడ్డి చెప్పారు క్రీడలపై ఆసక్తి ఉన్నవారు వివిధ రకాలైన క్రీడలకు సచివాలయంలో పేరు నమోదు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి హైదరవల్లి చెప్పారు ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రటరీ విమల సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఏపీకి మళ్లీ జగన్ సీఎం కావాలి

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు 6వ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడికి విచ్చేసిన వార్డులోని ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి మరియు అవార్డుకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది క్లుప్తంగా వివరించి సరస్వతి విద్యా మందిరం రోడ్డులో ఏర్పాటుచేసిన వైయస్ఆర్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు,6 వార్డు కౌన్సిలర్ జయంతి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జెసిఎస్ కన్వీనర్కాకర్ల నాగ శేషారెడ్డి పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు అధ్యక్షురాలు కోనేటిసునంద వార్డు వైఎస్ఆర్సిపినాయకులు పంగ సురేష్ యాదవ్ దళిత నాయకులు సుధాకర్‌సుబ్బరాయుడు,మున్సిపల్ కౌన్సిలర్లు కో.ఆప్షన్ సభ్యులువార్డు వైఎస్ఆర్సిపి నాయకులువాలంటీర్లు, గృహసారదులుసచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు..



# సమసమాజ స్థాపనకు పాటుపడిన మహనీయుడు మహాత్మా పూలే

– డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కితాబు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**
బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి,మదనపల్లి ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు,మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మదనపల్లి పట్టణంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష,అంటరానితనంపై పోరాటం చేసి,వెనుకబడిన బడుగు,బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అంతే కాకుండా సమాజంలో అసమానతలపై పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని,వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.అయన ఆశయాల సాధన కోసం, సామాజికసమానత్వంకోసంకృషి చేద్దామని కోరారు.నవసమాజ స్థాపనలో బావితరాలకు స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు.

# ఘనంగా ఆప్కాస్ గ్రీవెన్స్ కార్యక్రమం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం లో ఆప్కాస్ గ్రీవెన్స్ సమావేశాన్ని ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కళ్యాణ చక్రవర్తి, భాస్కర్ రెడ్డి లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు మార్కాపురం ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ,ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఆప్కాస్ ఔట్సోర్సింగ్ సంస్థ నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ముందుగా ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తికి పుష్పగుచ్చనిచ్చి ఎమ్మెల్యే ఆహ్వానం పలికారు.ఆప్కాస్ డైరెక్టర్ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ విధానాన్ని తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ ప్రతి నెల సక్రమంగా జీతాలు అందజేస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ మున్సిపల్ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 12వ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర మాల మహానాడు విజయ శేఖర్ వర్గం 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర మాలమహానాడు ఇలాంటి సేవా కార్యక్రమాలలో ఎప్పుడు ముందంజలో ఉంటామని రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందు ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్తమాసు రాబట్టు జిల్లా ఉపాధ్యక్షులు పందిటి శ్రీనివాసులు ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు ఆకుమల పురుషోత్తం ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు జేష్ఠది పవన్ కల్లూరు సుధాకర్ రాము నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రైతు రాజు : పందిటి కృష్ణమూర్తి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** వ్యవసాయ రైతు రాజు-పందిటి కృష్ణమూర్తి,ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పందిటి కృష్ణమూర్తికి శుభాకాంక్షలు,పంటలు పండించడంలో దిట్ట,ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పందిటి కృష్ణమూర్తి తో ముఖాముఖి సమావేశమైన సూర్య నేటి దినపత్రిక మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ భూమిరెడ్డి రవి కళ్యాణ్,వ్యవసాయ క్షేత్రంలో రైతుకు వరించిన అనేక బహుమతులు పథకాలు,ఆయన పొలమే ఒక ప్రయోగ శాల విదేశీ రకం పంట పండించడంలో నేర్పరి,పంటపై నిత్య పర్యవేక్షణ విదేశీ వంగడాల సాగుసేంద్రీయ పద్ధతిలో సాగు లాభదాయకం పెట్టుబడి లేని వ్యవసాయం ఆయనకు ఆయనే సాటి,శభాష్ కృష్ణమూర్తి అంటున్న శాస్త్రవేత్తలు ,వ్యవసాయ అధికారులు, అది ఒక పల్లెటూరు ప్రాంతం ఆ ఇంటి చుట్టూ మామిడి వనాల తోట ఇంటికి ముందు అల్లుకున్న ద్రాక్ష చెట్టు ద్రాక్షపై వాలిన రామచిలుకల ఇంటిలో ఆప్యాయంగా పలకరించే రైతన్న పందిటి కృష్ణమూర్తి ఉత్తమ రైతు అవార్డు గ్రహీత రైతులు వ్యవసాయం చేస్తారు అధిక దిగుబడి మాత్రం కొందరికి సాధ్యం వరి పంట వేయడంలో కొందరిది అందే వేసిన చెయ్యి తక్కువ ఖర్చుతో అధిక లాభం చేసేవారిలో కొందరు దిట్ట ఉన్నారు. అతివృష్టి అనావృష్టి కారణంగా ఏటా జిల్లాలో కరువు కాటకాలు ఏర్పడి రైతుల నష్టపోతున్నారు పంట సాగు చేస్తే చేతికి అందే వరకు నమ్మకం లేదు ఇటువంటి సమయంలో ఆధునిక వంగడాలపై అద్భుతాలు సాధించిన రైతు పందిటి కృష్ణమూర్తివ్యవసాయ రంగంలో రైతన్న నేస్తంగా పంట పండించడంలో దిట్ట పందిటి కృష్ణమూర్తి మామిళ్ళపల్లి, మైదుకూరు మండలం పంటను పండించడంలో



వ్యవసాయ సేద్యంలో మైదుకూరు మండల స్థాయిలో పకృతి వ్యవసాయంగాను వ్యవసాయ రైతుగా పేరుగా ంచిన పందిటి కృష్ణమూర్తి ఈయనకు ఇద్దరు కుమారులు మొదటివారు పందిటి మల్హోత్రా రాజకీయ క్షేత్రంలో జనసేన అభిమానులుగా మైదుకూరు నియోజకవర్గం ఇన్చార్జిగా పేరుగాంచారు. రెండవ కుమారుడు పందిటి మణిశర్మ సాఫ్ట్వేర్ కుటుంబంలో అంతా ఉద్యోగస్తులుగా ఉన్నారని కృష్ణమూర్తి ఉమ్మడి కుటుంబం గా ఉంటూ నలుగురు అన్నదమ్ములు సాంస్కృతి సాంప్రదాయాలను అభినందిస్తూ పందిటి కృష్ణమూర్తి గారికి1973 ఎస్ఎస్సి పూర్తిచేసుకుని చిన్ననాటి నుండి వ్యవసాయంపై మక్కువతో వ్యవసాయ రంగంలో అనేక కొత్త కొత్త వంగడాలను కలిగిన కడప కేడికే కేంద్రం ఊటుకూరు నుండి నెల్లూరు పరిశోధన శాఖ రంగాల నుండి హైదరాబాద్ రాజేంద్రనగర్ నుండి వచ్చిన కొత్త విత్తనాలు కృష్ణమూర్తి నైపుణ్య ఆలోచనతో వ్యవసాయం లో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందుతు రైతులకు ఎంతో ఆదర్శంగా సహాయకులుగా తన తోటి రైతులకు తన పంట అభివృద్ధి గురించి విషయాలను సూచనలను సలహాలు ఇవ్వడం జరుగుతుందనివ్యవసాయ రంగంలో అనేక విజయాలు సాధించి అనేక అవార్డులు వరించి ఆయన సొంతం చేసుకున్నారని తెలిపారు.



**రైతన్న పందిటి కృష్ణమూర్తికి వచ్చిన అవార్డులు**

1.1976 పిక్ కంపెనీ వారు వ్యవసాయ ఉత్తమ అవార్డు రెండు అవార్డులు వచ్చాయని,2. మైదుకూరు అగ్రికల్చర్ ద్వారా లక్ష్మణ రైతు ఉత్తమ రైతు వార్డు.3. సంక్రాంతి కానుకల ద్వారా ఎమ్మార్వో ద్వారా ఉత్తమ వ్యవసాయ రైతు అవార్డు.4. కడప శిల్పారామంలో కలెక్టర్ ద్వారా ఉత్తమ వ్యవసాయ అవార్డు,5. కలెక్టర్ మరియు జెడి ఆధ్వర్యంలో ఉత్తమ రైతు అవార్డు గ్రహీతగా,6.2022 లో మన్మోదయ కెవికె కేంద్ర అవార్డు,7.2016 విద్యా శాఖ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్తమ అవార్డు ,8.2015 లో చంద్రన్న పురస్కారంలో మండల స్థాయి ఉత్తమ రైతు అవార్డు,9. ఢిల్లీ కేంద్ర క్యాబినెట్ మంత్రుల ద్వారా కైలాస్ చౌదరి ,చౌహన్ సింగ్, వ్యవసాయ శాఖ మంత్రుల ఆధ్వర్యంలో ఉత్తమ రైతు అవార్డు,10. జమ్మలమడుగులో రైతు దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పందిటి కృష్ణమూర్తి తలపాగా చుట్టి నాగలి భుజాన ఎత్తి కలెక్టర్ ప్రవీణ్ కిషోర్ ఆధ్వర్యంలో ఇచ్చి అభినందించడం జరిగింది.11. ధను కంపెనీ వారి ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది.12. 2015లో స్టూమ ఎన్ న్యూస్ వారు ఆరు నెలలు రైతుల పరిశోధన మీద 24 జిల్లాలకు గాను తెలంగాణ పదిమంది ఆంధ్రలో పదిమంది ఉత్తమ రైతుగా ఎన్నుకోవడం జరిగిందని అందులో మైదుకూరు మండలం పందిటి కృష్ణమూర్తి స్థానం కూడా మొదటి స్థాయిలో ఉన్నదని తెలిపారు. కరువు సీమలో బోర్వెల్ కింద వర్రీ పంట నాలుగు ఎకరాలు జగిత్యాలు,9.3,9.5, రకం నూజివీడు ఒక ఎకరా కు 45 బస్తాలు వస్తాయని, పది ఎకరాలు999 నెంబర్ కలిగిన ఉజ్వల జొన్న,1020 సిద్ధిక్ కంపెనీ తెల్ల నువ్వులు ఫస్ట్ క్వాలిటీ గా 2023 ప్రస్తుత పంట కోత దశలో ఉందని వ్యవసాయ దిగుబడి అనేక నియమాలతో ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయం చేయడం జరుగు తుందని, ఎలమంచిలి66.2019 ఎక్కడన్నరకు గాను 13 క్వింటాలు టాప్ అత్యధిక దిగుబడిలో పండి ంచిన రైతుగా పేరు పొందాడని పకృతి వ్యవసాయంలో రైతులకు అనేక సూచనలు ఇస్తూ వేసవిలో పంట పొలాల్లో గొర్ల మందలు గాని ఆవుల మందలు గాని పొలాలలో నేలజామయ్య ఏర్పును పొలాలలో ఉడికించవలనని దానివల్ల నేల సారవంతమై30% వరకు ఆదాయం చేకూరుతుందని పందిటి కృష్ణమూర్తి తన పండించిన పంట అభివృద్ధిలో పాటుతన చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకు ఊరి వారికి ఆదర్శ రైతుగా ఉన్నారని చుట్టూ ఉన్న రైతులు ఆయన ఆదర్శంగా తీసుకుని పంటలు వేస్తున్నామని తెలిపారు.

- ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పందిటి కృష్ణమూర్తికి శుభాకాంక్షలు
- పంటలు పండించడంలో దిట్ట
- ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పందిటి కృష్ణమూర్తి తో ముఖాముఖి సమావేశమైన సూర్య నేటి దినపత్రిక మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ భూమిరెడ్డి రవి కళ్యాణ్
- వ్యవసాయ క్షేత్రంలో రైతుకు వరించిన అనేక బహుమతులు పథకాలు
- ఆయన పొలమే ఒక ప్రయోగశాల
- విదేశీ రకంపంట పండించడంలో నేర్పరి
- పంటపై నిత్య పర్యవేక్షణ విదేశీ వంగడాల సాగు
- సేంద్రీయ పద్ధతిలో సాగు లాభదాయకం
- పెట్టుబడి లేని వ్యవసాయం ఆయనకు ఆయనే సాటి
- శభాష్ కృష్ణమూర్తి అంటున్న శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు







## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కాశినాయన మండలంలోని సావిశెట్టి పల్లి గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలంటే అనే ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల జె.సి. ఎస్.కన్వీనర్ హనుమంత రెడ్డి,సావిశెట్టిపల్లె సచివాలయ కన్వీనర్ ఎలిచర్ల నాగ సుబ్బారెడ్డి,వైసీపీ నాయకులు మురుకుటి కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుండి జరిగిన అభివృద్ధి వారికి అందిన సంక్షేమ పథకాలు నవరత్నాల గురించి వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. తదనంతరం జెండా ఆవిష్కరణ చేసి జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎలిచర్ల నరసింహారెడ్డి,మురుకుటి చెన్నారెడ్డి,రవాణా రెడ్డి,చెన్న కేశవ రెడ్డి,కార్యకర్తలు, గృహసారదులు తదితరులు పాల్గొన్నారు..

## సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత మన ముఖ్యమంత్రిదే



**కలసపాడు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలని కార్యక్రమం మహానంది పల్లి గ్రామపంచాయతీలో సచివాలయం వద్ద మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమం ఈవోపీఆర్డి మురారి మరియు పంచాయతీ సెక్రటరీవసంతకుమారిఆధ్వర్యంలోసమావేశాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ దేవ సాని సుజన శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మొదట జగనన్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ వివరించారు అనంతరం జడ్పిటిసి స గిలి సుదర్శన్ మాట్లాడుతూ,, జగనన్న ప్రభుత్వంల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల నారాయణ, మండల జే సి ఎస్ కన్వీనర్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి అంకన గురు వి రెడ్డి ,వైఎస్ఆర్సిపి సింగల్ విండో అధ్యక్షుడు,పురుషోత్తం రెడ్డి. పార్టీ బూత్ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, వీఆర్వోచెన్న రాయుడు, ప్రజలు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు..

మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో పేదల జీవితాలు వెలుగు లు నెలకొన్నాయని మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పేర్కొన్నారు. మంగళవారం పురపాలక పరిధిలోని నంద్యాల రోడ్డు సీతారామాంజనేయ నగర్ లోని 11వ సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్కు జగనన్నే ఎందుకు కావాలి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ చంద్ర అధికారులతో స్థానికులతో కలసి సంక్షేమ పథకాలు పట్టిక బోర్డును ఆవిష్కరించారు.ప్రభుత్వం ద్వారా వారుపొందినలబ్ధినివివరించారుముఖ్యమంత్రివైజగన్మోహన్‌రెడ్డి సంక్షేమం ,అభివృద్ధిరెండుకళ్ళుగాభావించి సాగిస్తున్న పాలనతో ఇంటింటి సంక్షేమ కాంతులువెలుగుతున్నాయిఅన్నారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, రంగస్వామి ,మేనేజర్ పరమేశ్వర్ రెడ్డి, రవి భూమి రెడ్డి సుబ్బరాయుడు ,వేపరాలసుబ్బారావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మురారి చింతలలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం





లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని మురారి చింతల గ్రామ సచివాలయ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాడు రమాదేవి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథ కాలు అందాయని ఈ ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అలాగే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మన సీఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలని అలలపాటి రమాదేవి అన్నారు. ఆమె చేతుల మీదుగా వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఎగురవేశారు. అలాగే మాజీ లింగాల మండలాధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి మన లింగాల మండలం అంటే ఒక కంచుకోటలా భావిస్తున్నారన్నారు. కావున ప్రతివాలంటరీ, గృహ సారధులు కలసికట్టుగా ప్రతి ఇంటికి వెళ్లి మన ప్రభుత్వము ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రతి కుటుంబానికి తెలియచేసి ప్రతి ఒక్కరితోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి 175 సీట్లకు గాను 175 సీట్లు రావాలని ఆయన అన్నారు. అలాగే సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామాలలో నీటి సమస్యలు ఎక్కువ ఉన్నందున కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి ఈ గ్రామాలను దృష్టిలో పెట్టుకొని చిత్రావతి రిజర్వాయర్ నుంచి ప్రతి పల్లెలో చెరువులను నిండుకుండలా నీరు నింపాడని అలాగే ప్రతి రైతుకు సంక్షేమ పథకాలు అందాయని ప్రతి ఒక్కరు తెలుసుకొని మళ్లీ మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి కావాలని అందుకు గాను ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన అన్నారు. వెలిదండ్ల మల్లికార్జున్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ ప్రవేశపెట్టిన పథకాలు ఏ ముఖ్యమంత్రి ఇన్ని పథకాలు చేపట్ట లేదని ఆయన అన్నారు. సచివాలయ వ్యవస్థ వాలంటీర్ల వ్యవస్థ తీసుకు వచ్చినది మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అందువలన కచ్చితంగా ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త కష్టపడి మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చేయాలని అందుకు మనం చేయాల్సినది ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మురారి చింతల నాయకులు బాబా హుస్సేన్, ఉపసర్పంచ్ సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ శేఖర్, భూపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, పెద్ద ఓబుల్ రెడ్డి, దిగువపల్లి సుధాకర్ రెడ్డి,కన్వీనర్ నాగేందర్ రెడ్డి , లింగాల అలవలపాటి మనోహర్ రెడ్డి,కన్న పాపయ్య పల్లె రమేష్ రెడ్డి, బోనాల నిరంజన్ రెడ్డి, రామన్నతల పల్లి జగన్మోహన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు,గృహచార్యులు, వైఎస్ ఆర్సిపి కార్యకర్తలునాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ జీవనోపాధి కోల్పోకుండా రెండు సెంట్లు స్థలం మంజూరు చేసిన ఎమ్మార్వో



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో చిన్న ఓరంపాడు వద్ద బస్ షెల్టర్ నిర్మాణం కొసం ఖాళీ చేయించిన బజ్జీల దుకాణాన్ని కొనసాగించడానికి మంగళవారం ఎమ్మార్వో ఈశ్వరమ్మకు రెండు సెంట్లు స్థలాన్ని మంజూరు చేసి ఇచ్చారు. చిన్న ఓరంపాడు కు చెందిన ఈశ్వరమ్మ బజ్జీలు దుకాణాన్ని జీవనోపాధి గా కొనసాగించేది. అదే స్థలంలో బస్ షెల్టర్ నిర్మాణం కొరకు స్థలం కావాల్సిన రావడంతో ఏపీ టీడీసీ మెంబర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి హామీ మేరకు అంగడిని తొలగించి వేరే ప్రాంతానికి తరలించారు.



# సీఎం జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి

### మున్సిపల్ వైస్ చైర్మన్ రామలక్ష్మమ్మ

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని జమ్మలమడుగు నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ పోరెడ్డి రామలక్షుమ్మ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని 19,20 వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగావైస్ ఛైర్పర్సన్ పోరెడ్డి రామలక్షుమ్మ మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గత నాలుగున్నరలుగా పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు, ప్రభుత్వ స్కూల్స్ నాడు నేడు కింద మొత్తం స్కూల్స్ ను ఆధునికరించడం జరిగిందని అంతేకాకుండాసంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నగదుద్యమా చేస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునంది స్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరు చాలా బాగుందని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన బుక్ లెట్ ను ప్రజలకు అంద జేశారు. అనంతరం పలగాడి మోటు వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. 19,20 వార్డులకు సంబంధించి మొత్తం డిబిటి నాన్ డిబిటి కింద మొత్తం 28.10కోట్ల రూపాయలు ప్రజల అకౌంట్లో డబ్బులువేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్పర్సన్ సింగరయ్య, కౌన్సిలర్లు షామీర్, సచివాలయాల కన్వీనర్లు వేణు గోపాల్ అమర్ నాథ్ రెడ్డి,కొట్టాల బాషా, వైఎస్సార్సీపీ నాయకులు శేషారెడ్డి, కృష్ణారెడ్డి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దేశ పురోభివృద్ధికి ఓటు వజ్రాయుధం

### – తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి



ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

**వేంపల్లె మేజర్న్యూస్:** ప్రజాస్వామ్యానికి జీవనాడి ఓటు..అది సద్వినియోగంతో ఉజ్వల భవిష్యత్తు, దేశ పురోభివృద్ధికి వజ్రాయుధం లాంటిదని వేంపల్లె మండల తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోనుంచి పట్టణస్థాయి వరకు మార్పు తీసుకురాగలిగే శక్తి ఓటుకు ఉందన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే గొప్ప సంఘ సంస్కర్త

**వేంపల్లె మేజర్న్యూస్:** పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్.కాంగ్రెస్ ఒక్కటే బిసిల నిజమైన నేస్తం.బిసిల పట్ల బిజెపి, వైకాపా, టిడిపి,జనదేన లది కపట ప్రేమ.బిజెపి,వైకాపా,టిడిపి,జనసేన పార్టీలు పుట్టకముందే 1970 లోనే బిసిలకు విద్యా ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్. 1993 లోనే స్థానిక ప్రభుత్వాలలో బిసి లకు 34 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ కల్పించింది. 2008 లోనే కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్,స్కాలర్షిప్ పథకాలను ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు బిసి కమీషన్ ను,కార్పొరేషన్ ను,హాస్టల్లు,రెసిడెన్షియల్ స్కూల్లు,స్టడీసర్కిల్ఏర్పాటుచేశాయి. కాబట్టిబిసిలనిజనేస్తంకాంగ్రెస్ఒక్కటే అని తులసిరెడ్డిఅన్నారు. పూలేవర్ధంతికార్యక్రమంలోరామకృష్ణ,ఉత్తన్న,చెన్నకే శవ, బద్రి,రాఘవయ్య,సుబ్బరాయుడు,వినయ్కాంగ్రెస్నాయకులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల ప్రదాత జగన్మోహన్ రెడ్డి

### పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షులు సీఎం భాష



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ రమణారెడ్డి లు కొనియాడారు .రాజకీయ పార్టీలకు అతీతంగా ,కులమతాల భేదాలు చూడకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికిఏదోఒకరూపంలోసంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికేదక్కుతుందన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ,వాలంటరీ వ్యవస్థలను ప్రవేశపెట్టి ప్రజల చెంతకే పరిపాలనను అందించడం జరుగుతుందన్నారు. 2024 లో జరగబోయే ఎన్నికలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరలముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెండవ ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాషా, ఎం పీడీవో వరప్రసాద రావు, పోరుమామిళ్ల పంచాయతీ ఉపసర్పంచ్ రవికుమార్, రాళ్లపల్లె నరసింహులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసిన గ్రూప్ ఆఫ్ టెంపుల్చైర్మన్,టీచర్స్ ఎమ్మెల్సీ



**పులివెందుల అర్బన్ మేజర్న్యూస్ :** విజయవాడ ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసు నందు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని పులివెందుల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుదీ కర్ రెడ్డి కడప టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డియోగివేమనయూనివర్సిటీరిజిస్టర్ వెంకటసుబ్బయ్య మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వాటిలో భాగంగా సజ్జల రామకృష్ణారెడ్డి తో పలు విషయాలను వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనివారితోముచ్చటించారు. అనంతరంవారుతెలిపిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం మార్గం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాగబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన మలిశెట్టి వెంకటరమణ

**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** జనసేన పార్టీ పి ఏ సి సభ్యుడు నాగబాబును మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు,రాజంపేట జనసేన అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ తెలిపారు. రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నట్లు,ఆయన వివరించారన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని రాజంపేట నియోజకవర్గంలోజనసేనపార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించినట్లు, వివరించారు. అదేవిధంగా జనసేన పార్టీ అధ్యక్షులు దగ్గర పార్టీ పెద్దల దగ్గర మంచి మంచి గౌరవము గుర్తింపు ఉందని నాగబాబు తెలియజేశారు అదేవిధంగా రాజంపేటలో జనసేన పార్టీ జరుగుతున్న పరిస్థితులను సవి వివరంగా నాగబాబు కి వివరించారు అన్ని విషయాలను కూలం కూషంగా అధ్యక్షులు వారికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన యువ నాయకులు పోలిశెట్టి శ్రీను వాసులు, భాస్కర్ పంతులు,జనసేన నాయకులు పాల్గొన్నారు.



# కేసీ కెనాల్‌కు నీరు విడుదల : టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



కేసీ కెనాల్ నీళ్లు విడుదల చేసిన భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దమొడియం మండలం, పరిధిలోని, శుద్దపల్లె, జంగాలపల్లె, జె. కొట్టాల పల్లె, ఉప్పలూరు, గ్రామ రైతుల పొలాలకు కెసి కెనాల్ నీరు రాక పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మండల తెలుగు దేశం పార్టీ నాయకులు జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి దృష్టికి తీసుకురాగా మంగళవారం ఆళ్లగడ్డ మండలం లింగందిన్నె గేట్ నెంబర్ 27 దగ్గరికి వెళ్లి డిఈతో మాట్లాడి నీరు విడిపించడం జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా వాసి ముఖ్యమంత్రిగా ఉండి అధికారులతో మాట్లాడి నీరు విడిపించక పోవడం బాధాకరమన్నారు. వర్షాలు రాక, వేసిన పంట ఎండిపోతుంటే కడప జిల్లాలో ఒక మండలాన్ని కూడా కరువు మండలాలుగా ప్రకటిం చలేదన్నారు. అధికారులు నీరు విడిచినందుకు రైతులు ఆనందం వ్యక్తపరిచారు.నీరు విడిపించి నందుకు భూపేష్ రెడ్డి కి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,ఇంజనీర్‌రమణ, లస్కర్ ఓబులేసు,పెద్ద ముడియం మండలం రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



పెద్దముడియం రైతులతో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

# క్షయవ్యాధి ప్రాణాంతకం కాదు

– టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ నిజాముద్దీన్

**వేంపల్లె మేజర్ న్యూస్:** క్షయవ్యాధి ప్రాణాంతకం కాదని, సంపూర్ణ చికిత్స, మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధిని నిర్మూలించవచ్చని టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ నిజాముద్దీన్ అన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా మంగళవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పవర్ గ్రిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని గుర్తించి మందులతో పాటు సరైన పౌష్టికాహారం తీసు కోవాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గళ్ళ పరిక్షలు చేయిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్లు వైద్యనాథ్, రామ్మోహన్, బాలగుర్రప్ప,శేఖర్,సీనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య, టీబీసూపర్వైజర్లుకుమార్,లక్ష్మితేజ, ల్యాబ్ టెక్నిషన్లు విజయదాస్, శశికళ, రామునాయక్ పాల్గొన్నారు.



టీబీ పేషెంట్లకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యులు ..

# బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికై పాటుపడిన మహానీయుడు పూలే



– టిడిపి జనసేన ఆధ్వర్యంలో పూలే వర్ధంతి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా మదనపల్లి పట్టణం,సిటియం రోడ్డు,దేవత నగర్ రాజంపేట తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం నందు టిడిపి మరియు జనసేన పార్టీల నాయ కులు కార్యకర్తలు సంయుక్తంగా అయన చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్,బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,టిడిపి బిసి సెల్ నియో జకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య, జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,జంగాల జంగాల శివరాం రాయల్, శ్రీరామ రామాంజ నేయులు,టిడిపి రాజం పేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి,వాల్మీకి సాధికార జిల్లా కన్వీనర్ లక్ష్మన్న, గాండ్ల సాధికార జిల్లా కన్వీనర్ వెంకట రమణ,బెస్త సాధికార జిల్లా కన్వినర్ దుర్గ ప్రసాద్,బి.మోహన్ రెడ్డి,దుబ్బిగాళ్ల భాస్కర్, అయూబ్ ఖాన్, బి.శ్రీరాములు,తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు అరుణ్ తేజ,ప్రణయ్ రాయల్,ఆలం వలీలుహాజరయ్యారు.ఈ సంద ర్భంగాపి.సురేంద్రయాదవ్ మాట్లాడుతూ అనగా రిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు.వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించే ఏకైక లక్ష్యంతో కలసి ముందుకు సాగుదామని పిలుపు నిచ్చారు. మహాత్మా పూలే స్ఫూర్తితో బిసి అభివృద్ధికి కట్టుబడి సేవలందిస్తా మని స్పష్టం చేశారు. అనంతరం పలువురు నాయ కులు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనం,వెనుకబడ్డ వర్గాల హక్కులు, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన మహనీ యులు పూలే అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం వారి ఆశయాలను కొనసాగిద్దా మన్నారు.అసమానతలపై పోరాడిన ఆదర్శమూర్తి జ్యోతిరావు పూలే అని కితాబు నిచ్చారు.ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ముందుగా సాగుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి - జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం-అభివృద్ధి జగన్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యాలు



మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,కౌన్సిలర్ విజయ నాయుడు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడు లబ్ధి పొందుతున్నాడు అంటే, సంక్షేమం అభివృద్ధి అంటే కొత్త నిర్వచ నానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముఖ్య లక్ష్యాలు అని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులి వెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న వెంకటా పురం సచివాలయం నందు " ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్ర మం నిర్వహించడం జరిగింది.కార్యక్రమం ముం దుగా ఛైర్మెన్ డా.వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,జేసి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్,చంద్రమౌళి,కౌన్సిలర్‌లు విజయ్ నాయుడు, డానియల్ పురుషోత్తం, కో ఆప్షన్ దాసరి చంద్ర మౌళి,ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యం లో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 25 కోట్ల రూపాయల కు సంబంధించిన బోర్డింగ్‌ను , పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎగుర వేయడం జరిగింది, కార్యక్రమంలో చిన్న వెంకట పతి నాయుడు,ఆలమూరు రామా నాయుడు,వార్డ్ కౌన్సిలర్‌లుఖాదర్‌భాష,పార్టీనాయకులు హను మంత్ నాయుడు, రమేష్ నాయుడు, శశాంక్ నాయుడు,రామ చంద్ర నాయుడు, శంకర్ నాయు డు,యర్రగుడి పల్లి నాయకులు ,కృష్ణ మూర్తి,కోళ్ల భాస్కర్,సూరి,రంగాపురంమధు,వెంకటాపురం గ్రా మస్థులు,మహబూబ్ భాష,జయ చాగలేటి ఫక్రు ద్దిన్,గంగిరెడ్డి,నాయుడు,గంగరాజు,సాంబ, సాయి, చలపతి,సచివాలయం కన్వినర్ లు గృహ సాం ధులుసచివాలయసిబ్బందితదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

– టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దామని టిడిపి బీసీ సెల్ మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య పిలుపునిచ్చారు.మంగళవారం పూలే 133వ వర్ధంతిని పుర స్కరించుకుని బీసీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,సమ సమాజ స్థాపన కోసం అలుపెరు గని పోరాటం చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే పూలే ఆశయ మన్నా రు.భూస్వాములు,ధనవంతులు పెత్తనం చెలాయిస్తున్న రోజుల్లో దేశంలో అణగారిన వర్గాలను చైతన్యపరిచిన గొప్ప సంస్కరణ వాది పూలే అని, బడుగు, బలహీన వర్గాల హృదయాల్లో ఆయన స్థానం చిరస్థాయిగా నిలిచిపో తుందని కితాబునిచ్చారు.మహాత్మ పూలే జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకొనిఆయనఅడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి దుబ్బిగాళ్ల భాస్కర్, ముద్దిమడుగు రామ్మూర్తి,గోపాల్,శ్రీరాములు మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ రేపు రాయచోటికి రాక



డిసిసి అధ్యక్షుడు అల్లా బకష్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి దగ్గర ఆగిపోయిన కడప, బెంగళూరురైల్వే మార్గాన్ని రాయ చోటి, మదనపల్లి, బెంగళూరు రైల్వే రోడ్డు పనులు వెంటనే పునః ప్రార ంభిం చుటకై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో గురువారం పట్టణం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యం నుండి బంగ్లా వరకు నిర్వహి ంచే భారీ ర్యాలీలో పాల్గొనేందుకు మాజీ రాజ్యసభ సభ్యులు, పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి విచ్చేయుచున్నారని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిం చడం జరుగు తుందని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్నినియోజకవర్గాల కన్వీనర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఎండియు ఆపరేటర్లు రేషన్ పంపిణీలో ఫిర్యాదులు రాకుండా చూడాలి

ప్రతి ఇంటి వద్ద రేషన్ బండి ఆపాలి –ఎమ్మార్వో మాధవ కృష్ణారెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఎండియు ఆపరేటర్లు రేషన్ పంపిణీ చేసే సమయంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎం డి యు, రేషన్ డీలర్లతో ఎమ్మార్వో మాధవ కృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లా డుతూ రేషన్ పంపిణీ సమయంలో లబ్ధిదారుని ఇంటి వద్ద ఆటో నిలబెట్టి రేషన్ పంపిణీ చెయ్యాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే సరుకులు పంపిణీ చెయ్యాలని,లబ్ధిదారులతోమర్యాదపూర్వకంగాటమాట్లాడాలని, ఎండియు ఆపరే టర్లు చిన్న సందుల వద్ద బండి నిలబెట్టి లబ్ధిదారులను పిలిచి రేషన్ పంపిణీ చేయాలన్నారు. పులివెందులకు అదనంగా బియ్యం కూడా వచ్చాయ న్నారు. ఎవరికి బియ్యం లేవు అని చెప్పకూడదన్నారు. ఇతర గ్రామాల నుండి వచ్చినవారికికూడా బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సుజిత్,కరిముల్లా,రేషన్‌డీలర్లు,ఎండియూఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ మాధవ కృష్ణారెడ్డి

# బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి "జ్యోతిరావు పూలే"



**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ,,బత్యాల చంగల్ రాయుడు పేర్కొన్నారు. మంగళవారం నాడు పూలే 133వ వర్ధంతి ని పురస్కరించుకొని ఈడిగపాలెంలోని "మహాత్మ జ్యోతిరావు పూలే" విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరగనిపోరాటంచేసిన మహాత్ముడని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు కూడా రాజ్యాంగ ఫలాలు అందాలని శ్రమించిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియా డారు. సూర్య, చంద్రులు ఉన్నంత కాలం ఆయన ప్రజల హృదయాలలో ఉంటారని,ఆయననుస్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు**

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :**మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి ఎపి బిజెపి ఉపాధ్యక్షులు శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, ఎపి బీజేవైఎం ఉపాధ్యక్షులు శ్రీ డాచదిపిరాళ్ల రాజేష్ రెడ్డి ఆదేశాలమేరకుజమ్మలమడుగు బిజెపి పార్టీ కార్యాలయం లో వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించినఅసెంబ్లీ కన్వీనర్ కొండయ్య, ఎపి బిజెపి ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్ శ్రీ మేకల ఆంజనేయులు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మం, సర్పంచుల సంఘం అసెంబ్లీ ఉపాధ్యక్షులు డి. గురు శేఖర్ రెడ్డి,నాగస్వరం, యువరాజ్, షేక్ షరీఫ్, భాస్కర్, సుధాకర్, జంకానం, సుభాన్, శుభగల నరసింహులు, కందుల కిషోర్, ఓరుగంటి పెద్దులయ్య మరియు కార్యకర్తలు నాయకులుపాల్గొన్నారు.



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు పట్టణం ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివళులర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్(లేపాక్షి) చైర్ పర్సన్శ్రీమతిబడిగించల విజయలక్ష్మి బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతాధి జ్యోతి రావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు సాన లక్షుమయ్య, సిలివేరు శివ, తిప్పాబతిని శ్రీనాథుడు, భాష తదితరులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** మహత్మ జ్యోతి రావు ఫూలే 133వ వర్ధంతి సందర్భంగా వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ నందు సంస్మరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు చిప్పగిరి ప్రసాద్ , ఎక్సైజ్ ఎస్సై యనమల సిద్ధార్థ యాదవ్, వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి బారతి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



**ప్రొద్దుటూరుప్రతినిధి,మేజర్‌న్యూస్:** పూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు మైదుకూరు రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు



పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పూలే స్త్రీ విద్య కోసం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డారని వివరించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ శ్రీ కాకర్ల నాగ శేషారెడ్డి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, రాజుపాలెం మరియు ప్రొద్దుటూరు వైసీపీ మండల అధ్యక్షులు మార్తల ఓబుల్ రెడ్డి, గుద్దేటి రాజారాం రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరుప్రతినిధి,మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి,రాజకీయ చైతన్యం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన ఆధ్వర్యంలో కృష్ణాలయం సమీపంలోని ఆయన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రు నివాళి అర్పించారు. అనంతరం మైదుకూరు రోడ్డు లోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీనవర్గాల, అనగారిన వర్గాల వారి అభివృద్ధి కోసం, వారి రాజకీయ చైతన్యం కోసం,విద్యాప్రమాణాలుపెరగడానికిఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన భార్య సావిత్రి బాయి పూలేతో కలిసి స్త్రీ విద్య కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రామయ్య గౌడ్, సెక్రటరీ రామచంద్ర రాజు, కమిటీ సభ్యులు రామకృష్ణ, భాస్కర్ గౌడ్, పుల్లయ్య, టైలర్ ప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, రామయ్య యాదవ్,ఈశ్వర్‌రెడ్డి,ఏసునాథరెడ్డితదితరులు పాల్గొన్నారు.



**కలికిరి మేజర్ న్యూస్:**కలికిరి నాలుగు రోడ్ల కూడలి క్రాస్ రోడ్డు నందు జ్యోతిరావు పూలే 133వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ ఎంపిటిసి జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బీసీలకు అండగా ఉండి ఆదర్శంగా నిలిచారని అందరూ అతని అడుగుజాడల్లో నడిచి ఆయన యొక్క ఆశయాలను నిలబెట్టాలని కోరారు. బండి మురళి, వినాయక లక్ష్మయ్య, నిజాముద్దీన్, భాస్కర, రాజంపేట పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు వాసునూరు చంద్రశేఖర్, వెంకటరమణ, విశ్రాంత ఉపాధ్యాయుడు రమేష్ ,రమణ, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**- బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమాజంలో అస్పృశ్యతా నివారణ,కుల వ్యవస్థ నిర్మూలనకు కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు ఫూలే అని మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కళాశాల ఆవరణంలో విద్యార్థినీలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజాన్నిపట్టిపీడిస్తున్నఅంటరానితనం, మూఢ నమ్మకాలు,దురాచారాలను అరికట్టడానికి ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడు ఫూలే అని కొనియా డారు.తన జీవితంలో ఎన్నో అవమానాలు,ఆటుపోట్లను ఎదుర్కొని సమాజ హితం కోసం పాటుపడ్డారన్నారు.స్త్రీ విద్యకు, సమసమాజ స్థాపనకు ఆయన చేసిన సేవలు అమోఘమైనవని కొనియాడారు.మంచి సమాజం కోసం ఆయన చేసినకృషిచిరస్థాయిగానిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆరాధ్య దైవం జ్యోతిరావు పూలే అని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలంకూరి విజయభాస్కర్ పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని బీసీ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం లక్కిరెడ్డిపల్లెలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు విజయభాస్కర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పూలే చేసిన కృషి అభినందనీయం అన్నారు. ఎంతో ముందుచూపుతో ఆనాడే కుల వ్యవస్థను అంటరానితనాన్ని బానిస బతుకులపై ఎన్నో పోరాటాలు చేసి ప్రజలను చైతన్యపరచి ప్రజలను జాగృతం చేశాడు.అటువంటి మహానుభావులు ప్రజల గుండెలలో చిరస్థాయిగా స్థానం సంపాదించుకొని దివికేగిన మహెూన్నత వ్యక్తి పూలే అన్నారు ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, మహమ్మద్ రఫీ ,రామచంద్రయ్య కృష్ణ ,సాదుల్ల ,వెంకటస్వామి, రాము మొదలగువారు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు



**బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు**

**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలో పూలే 133 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం.... మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు ఆధ్వర్యంలో పూలే కాస్య విగ్రహానికి పూలతో ఘనంగా శ్రద్ధాంజలి గటించడం జరిగినది ఈ సందర్భంగా హాజరైన బీసీ నాయకుడు మాట్లాడుతూ మహారాష్ట్రలో జన్మించిన పూలే సాంఘిక దురాచారాలను రూపుమాపుటకు సాంఘిక అసమానతులను తొలగించుటకు రాజీలేని పోరాటం చేసి సంఘసంస్కర్త విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని తలంచి అన్ని వర్గాల బాలబాలికలకు పాఠశాలలను ఏర్పాటు చేసి తన సతీమణిచే ఉపాధ్యాయునిగా నియమించి భారతదేశ తొలి మహిళ ఉపాధ్యక్షురాలు గా పేరు గడింపజేసిన జ్ఞాన సూర్యుడు జ్యోతిరావు పూలే కుల వ్యవస్థను రూపుమాపి శ్రీ పురుష బ్బేదాలు లేని సమాజం కోసం పోరాడుతూ కార్మికులు రైతులు వితంతువులు, పక్షాన సమస్యలపై ఉద్యమించి ఆదుకున్న దీన జన బాంధవుడు మహెూన్నత వ్యక్తిత్వంతో మహాత్మ బిరుదు పొందిన జ్యోతిరావు పూలేను తన మొదటి గురువు అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు పూలే ఆశయాలను కొంతైనా ముందుకు నడపగలిగితే అదే వారికిచ్చే ఘన నివాళులు అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు జిల్లా యువజన అధ్యక్షులు సిఆర్ఐ సునీల్ జయంత్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

– మైదుకూరు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కౌసర్ భాను



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాలలో 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేసుకోవాలని బిఎల్వోలు ఎన్నికల సూపర్వైజర్లు సూచించాలని మైదుకూరు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కౌసర్ భాను పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో సభ భవనంలో బిఎల్వోలు ఎన్నికల సూపర్వైజర్లకు, విఆర్ఓలకు, తహసిల్దార్ రమాకుమారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కౌసర్ భాను మాట్లాడుతూ మండలంలో డబుల్ ఓట్లు ఉన్న వారిని గుర్తించి వాటిలో ఒకటి తొలగించాలని సూచించారు .అలాగే మరణించిన వారినిలిస్టిలోనుంచి తొలగించాలని తెలిపారు .18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయాలని బిఎల్ఓ లకు ఆమె సూచించారు. డిసెంబర్ 2,3 తారీకులలో అన్ని గ్రామాలలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఖచ్చితంగా ఉండాలని కౌసర్ భాను సూచించారు .కార్యక్రమంలో తాహసిల్దార్ రమాకుమారి, డిప్యూటీ తహశీల్దార్,రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బి మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరిఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# సంక్షేమం అంటేనే జగనన్నతోనే....

అన్ని వర్గాలకు సహాయం అందించిన ఎమ్మెల్యేరాచమల్లు- మండల వైసీపీ అధ్యక్షులు రాజారాం రెడ్డి




**రాజుపాలెంమేజర్ న్యూస్:** ప్రజలకు సంక్షేమం అంటేనే ఒక జగనన్నతోనే సాధ్యమైందని కూలూరు గ్రామపంచాయతీ పరిధిలో అందించిన పథకాలను చూస్తే అర్థమవుతుందని మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గుద్దేటి రాజారాం రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూలూరు గ్రామం సెంటర్లో వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాజారాం రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించిన జగనన్న తిరిగి రాబోయే ఎన్నికల్లో మరో మారు ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు జగనన్న ప్రభుత్వం ద్వారా ఇచ్చిన పథకాల సొమ్మును వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ద్వారా అన్ని వర్గాల కు సహాయం అందించారన్నారు. గ్రామాల్లో దేవాలయాలు, చర్చి నిర్మాణాలకు ఆయన సొంత నిధులను అందించి ప్రజల ఆదరాభిమానాలను పొందారన్నారు. కూలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చి కూడా ఎమ్మెల్యే రాచమల్లు రూ 13 లక్షలు అందించారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ పాలనలో కూలూరు గ్రామ పంచాయతీ పరిధిలో సంక్షేమ పథకాలు పంటల బీమా అభివృద్ధి పనులు ద్వారా రూ13,47,83,768 కోట్ల రూపాయలు ప్రయోజనం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాత్రి సలోమి, ఉప ఎంపీపీ సుబ్బ రత్నమ్మ, ఈ ఓ పి ఆర్ డి షాకిర్ అలీ ఖాన్, గ్రామ సర్పంచ్ శ్రీధర్, సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి మండల వైసిపి యువ నాయకుడుగౌతమ్ రెడ్డి, కూలూరు సుబ్బారెడ్డి, వెంకట రెడ్డి, శ్రీనివాసులరెడ్డి చిన్నసుబ్బరాయుడు, మోహన్, జయరామకృష్ణయ్య, జ్ఞానానందం పాల్గొన్నారు

## శిక్షణ కార్యక్రమాలతో రైతులకు ప్రయోజనం

ఏపీ ఉద్యాన సలహా మండలి చైర్మన్ ప్రసాద్ రెడ్డి..



**కడప మేజర్‌న్యూస్:** చిరుధాన్య పంటల సాగు తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో వృత్తి నైపుణ్యత పెంచే ఈ శిక్షణ కార్యక్రమాల వల్ల యువత, మహిళ, అభ్యుదయ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఉద్యానవన సలహా మండలి చైర్మన్ సంబటూరు ప్రసాదరెడ్డి అన్నారు .మంగళవారం ఊటుకూరు లోని ఏరువాక కేంద్రం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ సంయుక్తంగా నిర్వహించిన చిరుధాన్యాల విలువ జోడింపు నైపుణ్య శిక్షణ పై నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీ రైతులు ఉపాధి అవకాశాలు పెంచుకునేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయన్నారు శిక్షణ పొందిన యువ రైతులు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి మంచి అవకాశం లభించింది అన్నారు. చిరుధాన్య పంటలైన రాగి ,సజ్జ జొన్న ,కొర్ర హారిక సామ ఊద, అండు కొర్ర పంటలు ఇతర పంటలతో పోలిస్తే తక్కువ సాగునీరు తక్కువ ఖర్చు పరిమిత యాజమాన్య పద్ధతుల తోనే సాగు చేసుకోవచ్చన్నారు సన్న, చిన్న కారు రైతులు చిరుధాన్యాల పంటలు సాగు చేసుకుని అధిక ఆదాయం పొందవచ్చునన్నారు. ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ విజయలక్ష్మి మాట్లాడుతూ అధిక పోషక విలువలు ఉన్న చిరుధాన్య ఉత్పత్తులకు ఇటీవలి కాలంలో మంచి డిమాండ్ ఉందన్నారు రైతులు పండించిన చిరుధాన్యాలకు విలువ జోడించిన ఉత్పత్తుల ద్వారా కుటీర పరిశ్రమలు కూడా స్థాపించి రైతులు అధిక ఆదాయం పొందవచ్చునన్నారు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె మురళీకృష్ణ శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ వీరయ్య వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎం శ్రీనివాస చారి కెవికె సామాజిక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ ప్రశాంతి శిల్పకళ సాయి మహేశ్వరి ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి పద్మలత తదితరులు పాల్గొన్నారు




సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# హెచ్ఐవిపై అవగాహన సదస్సు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలంలోని స్థానిక జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కృషి సమస్త ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ ఐ వి పై ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి మహమ్మారిని సమాజం నుండి తరిమి కొడదామని హెచ్ఐవి వ్యాధికి మందులేదని ముందస్తు జాగ్రత్తలు అవసరమన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను అంటరానివారుగా చూడరాదని సూచించారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి మందులు వాడడం వల్ల ఉపశమనం ఉంటుందన్నారు. హెచ్ఐవి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, నివారణ చర్యలు, టిబి ఎలా వ్యాపిస్తుంది దాని నివారణ చర్యలు ఆయనతోపాటు ఎల్టీ బాలాజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, కలుషిత రక్తం, కలుషిత సూదులు, సిరంజిలు, హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రులచే వ్యాపిస్తుందని వీటిపై అవగాహన పెంచుకొని హెచ్ఐవికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి సంస్థ సభ్యులు శ్రీనివాసులు, ఏఎన్ఎం చంద్ర నాగమ్మ, కళావతి, కాలేజ్ ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ చంద్రమోహన్

## మారమ్మ తల్లి ఆలయంలో కార్తీక శోభ



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం ఎం కంబాల దీన్నే లో దండు మారెమ్మ తల్లి దేవాలయము నందు కార్తీక పౌర్ణమి ఘనంగా జరపడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల పుల్లమ్మ తెలిపారు మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదానము భజనలతో ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు భక్తులు అందరూ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలుచేశారు ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల పుల్లమ్మ భజన గురువు మారేసుకమిటీసభ్యులు రామచంద్రుడు ట్రెజరర్ శివ శంకర్ సెక్రెటరీ పవన్ కుమారువైస్‌చైర్మన్ రమణయ్య భక్తులు అందరూపాల్గొనిఘనంగా అమ్మవారికి కార్తిక పౌర్ణమి ఘనంగా జరిపారు



## షాప్ రూమ్‌ని కూల్చి వేసినదుండగులు పోలీస్‌ల అదుపులో ముగ్గురు నిందితులు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట మండలం పోలిగ్రామంలో కడప నుంచి కొంతమందితో వచ్చి రాత్రికి రాత్రి వేసినషాప్ రూమ్ ని కూల్చి వేయడంజరిగిందిదీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం పరిధిలోని పోలి గ్రామంలోని సీతారామఆలయం ఎదురుగా ఉన్న రూమును కడప నుంచి కొంతమందిని తీసుకొచ్చి గొట్టం వెంకటరమణ కూల్చి వేస్తుండగా గుడిలో నిద్రిస్తున్న స్వాములు శబ్దాలు విని రూం యజమాని గొట్టం శ్రీనివాసులకు తెలియజేయగా శ్రీనివాసుల కుటుంబ సభ్యులు,,స్థానికులురూమ్‌వద్దకువెళ్ళగాకూల్చేస్తున్నవారుపరిగెత్తగా శ్రీనివాసుల కుటుంబ సభ్యులు స్థానికులు వెంబడించి ముగ్గురిని పట్టుకుని రూరల్ పోలీసులకు అప్పజెప్పామని శ్రీనివాసుల భార్య మీడియాతో ఆవేదన వ్యక్తం చేసి ఇప్పటికైనా ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు న్యాయం చేయాలని కోరారు



## పచ్చిపులుసు ప్రకాష్"ని పరామర్శించిన బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలోని అమ్మవారి శాల వీధి నందు నివాసం ఉంటున్న టిడిపి సీనియర్ నాయకులు "పచ్చిపులుసు ప్రకాష్" అనారోగ్యంతో ఇంటి వద్ద బెడ్ రెస్ట్ లో ఉండగా మంగళవారం నాడు వారి ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించి తగు జాగ్రత్తలు తెలియజేసి అలాంటి అవసరం వచ్చిన నేను మీకు అందుబాటులో అండగా ఉంటానని భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు హాజరైన బిజెపి నాయకులు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం వెంకటరెడ్డి పల్లి , రెడ్డివారిపల్లి , గ్రామపంచాయతీలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు హాజరైన బిజెపి నాయకులు. మోడీ ప్రవేశపెట్టిన18 పథకాల గురించి ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ ఆదినారాయణ , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జయప్రకాష్ వర్మ , మాజీ జిల్లా ఉపాధ్యక్షుడువాకచర్లసుబ్బారావు,మాజీ ఆర్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శీను ,మండల కన్వీనర్ జోగినేని సుబ్బారావు , జిల్లా కార్యదర్శి గడికోటసోమశేఖర్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ గడికోట సాంబశివరావు పాల్గొన్నారు.



## డిహెచ్ పిఎస్ ఏరియా మహాసభలను జయప్రదం చేయండి

– రాష్ట్ర నాయకులు వెంకటరమణ



**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్ :** దళితుల సమస్యల పరిష్కారంకోసం డిసెంబర్ 6న బద్వేల్ పట్టణంలో జరపబోయే ఏరియా మహాసభలలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని డీ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు పడిగే వెంకట రమణ పిలుపునిచ్చారు. పోరుమామిళ్ళపట్టణంలో వారుమీడియా సమావేశంలో మాట్లాడుతూ, పోరుమామిళ్ల మండలంలోనీ ప్రతి గ్రామం నుండి దళితులు ఈ మహాసభకు తరలి రావాల న్నారు. రాష్ట్రంలోదళితులకు న్యాయం చేస్తామని కల్ల బొల్లి మాటలు చెబుతూ వారిహక్కులను కాలరాస్తు,రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలిసే లా చేసేందుకే ఈ మహాసభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా దళితులకు భూమి కొనుగోలు పథకము,ఎస్సీ కార్పొరే షన్ నిర్వీర్యం చేయడం, దళితులకు భూపమ్మిని పేరుతో భూములుఇచ్చి దొడ్డిదారిన భూములు లాక్కోవడం తీవ్ర స్థాయిలోమండిపడ్డారు. బద్వేలు నియోజకవర్గంలో ఏ ఒక్క దళిత గ్రామానికి కూడా రికార్డులో స్మశానం కేటాయించకపోవడం దారుణమ న్నారు. వారిపట్ల చిన్నచూపుచూడం సరికాద న్నారు. పేరుకేదళితఎమ్మెల్యే ఉన్నప్పటికీ, ఏఒక్క చిన్న పని కూడా చేయలేని నిస్సయస్థితిలో ఉందన్నా రు. ఇప్పటికైనా దళితులు ఐక్యంగా కలిసి పోరాటంచేసేందుకు చేయి చేయి కలిపిముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు పెంచలయ్య, మండల నాయకులు మాగిపోగు ప్రసాద్, యోహాన్, బి కోడూరు నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్ :** జిల్లాలో పది, ఇంటర్ పరిక్ష ఫీజులు అధికంగా వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా కొమ్ముకాస్తున్నారని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వారు విలేకరులతో మాట్లాడుతూ పోరుమామిళ్ళ మండల పరిధిలోని కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు పది, ఇంటర్మీడియట్ పరిక్షల ఫీజులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికముగా వసూలు చేస్తూ విద్యార్థులను నిలువుదోపిడి చేస్తున్నాయని వారు అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని వారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు ముడుపులు అందడం వల్లె అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న విద్యా సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు




డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోలనలు చేపడతమాని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు విజయ భాస్కర్, గురు మోహన్ లు పాల్గొన్నారు

## ఎర్రచందనం స్మగ్లర్ల పై పోలీసుల దాడులు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా...ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లిఅటవీప్రాంతంలోఎర్రచందనంస్మగ్లర్లపైపోలీసుల దాడులు.. నిర్వహించడం జరిగింది ఈ దాడుల్లో 14 ఎర్రచందనం దుంగలు, ఒక టు వీలర్,3 సెల్ ఫోన్లు స్వాధీనం...పారిపోతున్న నలుగురు స్మగ్లర్లను పట్టుకున్న పోలీసులుఅదుపులోకి తీసుకున్న స్మగ్లర్లను కడప సబ్ జైలుకు తరలించిన పోలీసులుమీడియాసమావేశంలోవెల్లడించిన సీఐ పురుషోత్తం రాజు.తెలిపారు

## మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

– విద్యుత్ శాఖ జేఈ చంద్రశేఖర్

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఐటిఐ ఫీడర్ నందు మరమ్మతుల కారణంగా నేడు బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక పులివెందుల రోడ్డులోని కొత్త కందుల కాంప్లెక్స్, బిజిఎస్ ఎలక్ట్రానిక్స్, రాయచోటి బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎన్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఫైర్ స్టేషన్, ఏపి గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున వినియోగదారులు గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## 2న మండల సర్వసభ్య సమావేశం

– ఎంపిడిఓ సంపతి దివిజ

**వేంపల్లె మేజర్ న్యూస్:** వచ్చే నెల డిసెంబర్ 2వ తేదిన వేంపల్లె మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సంపతి దివిజ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య–ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం, పౌరసరఫర, వ్యవసాయం, విద్యుత్, విద్య, స్త్రీ మరియు శిశుసంక్షేమం, ఉపాధిహామీ, గృహనిర్మాణం, వెలుగు, ఉద్యానవన, రోడ్డు మరియు భవనాలు తదితర శాఖలకు సంబంధించి సమీక్షా సమావేశం ఉంటుందని చెప్పారు. స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

## వరికుంట్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో జన్మదిన వేడుకలు



**కాశినాయన మేజర్ న్యూస్ :** అవధూత కాశినాయన మండలం వరికుంట్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎలక్ట్రానిక్ మీడియా మాస్టర్ కి టీవీ స్టాప్ రిపోర్టర్ వరి కుంట్ల పుల్లయ్య అలియాస్ శేఖర్ కూతురు వరికుంట్ల గీతాంజలి 15వజన్మదినాన్ని ఆ పాఠశాల నందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని వారి మధ్య ఘనంగా ఈ జన్మదినాన్ని జరుపుకోవడం జరిగింది ఆ పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు టీచర్ నరసమ్మ వారిని ఎంతగానో ప్రేమతో తమ విద్యార్థులను ప్రోత్సహించి మరెన్నో ఇలాంటి జన్మదినములను జరుపుకోవాలని ఆ భగవంతుని దీవెనలు ప్రతి విద్యార్థికి ఉండాలనిఆ పాఠశాల యాజమాన్యం తెలియజేశారు స్టాఫ్ రిపోర్టర్ పుల్లయ్య మాట్లాడుతూ అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు కూడా పిల్లల పట్ల ప్రేమ అభిమానం అపాయత క్రమశిక్షణ ఎన్నో విధములుగా పిల్లలనుముందుకునడిపిస్తున్నఉపాధ్యాయులకుధన్యవాదములు తెలియ జేశారుఈకార్యక్రమానికికస్తూరి గాంధీ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి

సెక్టోరియల్ అధికారులకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలి – ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పక పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరీష పిఎస్ – పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండేటట్లు చూడాలి –జిల్లా ఎస్పీ కృష్ణారావు






**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సెక్టోరియల్ అధికారులకు సూచించారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని నారాయణ కళ్యాణమండపం నందు జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి వచ్చే సాధారణ ఎన్నికల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లు మరియు పోలీస్ సెక్టార్ అధికారులకు జిల్లా కలెక్టర్ శిరీష పిఎస్, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్గా తీసుకొని పనిచేయాలన్నారు. ఎన్నికలు జరిగే సమయంలోఎక్కడ ఏమి జరిగినా వెంటనే ఇన్సిడెంట్ రిపోర్టు తమకు పంపాలన్నారు. అబ్జర్వర్ లకు కూడా మీరే అన్ని వివరాలు తెలియ జేయాల్సి ఉంటుందన్నారు.పోలింగ్ పూర్తయి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ వరకు తీసుకొచ్చే పూర్తి బాధ్యత మీరే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతంసెక్టోరియల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్, విద్యుత్, త్రాగు నీరు మరుగుదొడ్లు, వెబ్ క్యాసిటింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలు ఉన్నాయి లేవని పరిశీలించి ఆ రిపోర్టును కలెక్టర్ కార్యలయానికి అందజేయాలన్నారు. వల్నర బిలిటి, క్రిటికల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే తమకు రిపోర్టు పంపాలన్నారు. సెక్టోరల్ అధికారులు ప్రణాళికాబద్ధంగా అన్ని ముందస్తు ఏర్పాట్లు చూసుకొని మీకు కేటాయి ంచిన రూటు, పోలింగ్ స్టేషన్ లను ముందస్తుగా పరిశీలించా లన్నారు.ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛ వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాల న్నారు. రూట్ మ్యాపు సెక్టార్ మ్యాపు మీ సంబంధిత తహసిల్దార్ తో సంప్రదించి తయారు చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పి ఓ,డైరీ,బ్యాలెట్ పేపర్స్ అకౌంట్ అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి రిసెప్షన్ కేంద్రంలో అంద జేయాల న్నారు.పిఓలు,ఏపిఓల సంబంధించిన ఫోన్ నెంబర్లను సెక్టోరియల్ అధికారుల వద్ద ఉంచుకో వాలన్నారు.అన్నమయ్య జిల్లాలో 1607 పోలింగ్ కేంద్రాలు,620 మంది సెక్టార్ అధికారులు పనిచేయడం జరుగుతుందని వీరందరూ తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూపోలీస్ సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండేటట్లు చూడాలన్నారు. సెక్టర్ అధికారులకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహిస్తే ఎన్నికలను విజయవంతం చేయవచ్చునని ఇప్పటి నుంచే మీకు కేటాయించిన ప్రతి పోలింగ్ స్టేషన్ను విసిట్ చేసి అక్కడ ఉండాల్సిన కనీస వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి సమస్యలున్నా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయగలరు.ఈ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తుఏర్పాటుచేయడం జరుగు తుందన్నారు. ఎన్నికలలోఓటు వేసే ఓటర్లు ఓటర్ స్లిప్ తో పాటు రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఆధార్ కార్డు,డ్రైవింగ్ లైసెన్సు,పోస్ పోర్టు, ఎంప్లాయ్ ఐడి కార్డు, ఏదైనా ఒకటి గుర్తింపు కార్డుతో వచ్చి ఓటు హక్కును వినియోగించుకు నేటట్లుచూడాలన్నారు .ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు స్వేచ్ఛ వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వ హించేందుకుప్రతిఒక్కరు కృషి చేయాలని... ఓటర్ల పై అధికంగా ప్రభావం చూపే సమస్యాత్మక ప్రాం తాలను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. గతంలో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సంఘ టనలు,బైండోవర్వివరాలనుగుర్తించిఈసారి అక్కడ ఎటువంటిసమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.

# హత్య కేసులో నిష్పక్షపాతంగా పోలీసులు వ్యవహరించాలి

– టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** బెనర్జీపై జరిగిన హత్యాయత్నం కేసులో భరత్, రాములను చాపాడు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఈ కేసులో జిల్లా ఎస్పీ, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి విచారణ చేపట్టాలని టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. మంగళ వారం ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికే యులసమావేశంలో ఆయన మాట్లా డుతూ తాము ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘి ంచిన దాఖలాలు లేవు. నిష్పక్షపాతంగా న్మ విచా రణ జరపాలని, పోలీసులకు లొంగిపో వాలని విజ్ఞప్తి చేశానన్నారు. పెనుగులాటలో రాము చేతికి గాయాలు, బెనర్జీ కొట్టటం వలన భరత్ కు గాయాలుఅయ్యాయనిఅసత్య ఆరోవణలు చేస్తున్నా రని వాస్తవాలు ఏమిటో విచారణ జరపాలని కోరారు. రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాపై తప్పుడుకేసులుపెట్టిఇబ్బందులకు గురి చేయటంలో సిద్ధహస్తుడని, బెనర్జీ ఎంతో మందిని దుర్భాషలు ఆడారు, మైదుకూరు రోడ్డు లోని కొంతమందిని వ్యాపార స్తులను బెదిరించారని ఆరోపించారు. పథకం ప్రకారమే నన్ను కేసులో ఇరికించారని, బెనర్జీపైజరిగినదాడియాదృచ్ఛికమన్నారు. రాజకీ యం గానేను ఎదుగుతున్నానని, పథకం ప్రకారం ఎమ్మెల్యే రాచమల్లు ఈ కేసులో నన్ను ఇరికించా రన్నారు. ఈ సమావేశంలో భరత్, రాము కుటుంబ సభ్యులు రాము భార్య – రాజేశ్వరి, భరత్ అమ్మ సుబ్బ లక్షుమ్మ పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుంది

– టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు మంగళవారం నియోజకవర్గంలోనిపెద్దముడియం మండలం జంగాలపల్లె, కొట్టాలపల్లె గ్రామాలలో జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి భవిష్యత్తుకు గ్యారంటీ హామీ పత్రాలను(బాండ్) పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూర్చేలా సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారు.ఇందులో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు,పిల్లలను స్కూల్స్కు పంపే తల్లుల కొరకుపథకాలు ప్రవేశ పెట్టారు.ఆ పథకాల ద్వారా ఎంతలబ్ధిచేకూరుతుందని ఒక పత్రం మీద(బాండ్) రాసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. రానున్నఎన్నికలలోసైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా,చంద్రబాబునిముఖ్యమంత్రిగా గెలిపిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,పెద్దముడియం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న భూపేష్ రెడ్డి

# మిద్దె మెట్ల పైనుంచి పడి యువకుడు మృతి



**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్ :** మిద్దె మెట్ల పైనుంచి పడి ఓ యువకుడు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన మంగళవారం మదనపల్లిలో చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..స్థానిక ఇందిరా నగర్లో ఉంటున్న ఎస్ ఖాదర్బాషా కుమారుడు ఎస్ యూనస్(30) స్థానికంగా ఉన్నావు మెడికల్ స్టోర్లో పని చేస్తాడు. రాత్రి పొద్దు పోయాక ఇంటికి వచ్చిన యునెస్ రెండవ అంతస్తులో ఉన్న ఇంటి పైకి మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్రంగా గాయపడి అపశమారగతికిచేరుకున్నాడు. ఉదయం గుర్తించిన కుటుంబీకులు తీవ్రంగా గాయపడిఅపస్మారక స్థితిలో ఉన్న బాధితున్ని వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు బాధితుడు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.కుటుంబసభ్యులుఇంటియజమానిచనిపోవడంతో కన్నీరు మున్నీ రుగా విలపించారు. టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం



**కలసపాడు మేజర్న్యూస్:** కలసపాడు మండలం పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి మహబూబ్బి తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ సభ భావ నంనందుకలసపాడు మండ లాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవిగారి అధ్య క్షతన జరుగు ను,కాబట్టి మండల సర్వసభ్య సమావేశం నకు మండలము లోని ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ లు సర్పంచులు కోఆప్షన్ మేంబర్ , మరియు ప్రభుత్వ శాఖల కు సంబందించిన అధికారులుతమశాఖకు సంబందించిన వివరాలు రికార్థులతో తప్పక హాజరు కావల సినది గా కోరడమైనది. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి.

# కర్నపాపయ్య పల్లి ఫీడర్ విద్యుత్ అంతరాయం

**లింగాల మేజర్న్యూస్:** లింగాల మండలంలోని 29/11/2023 అనగా బుధవారం ఉదయము 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు 33 కెవి లైన్ వర్క్ జరుగుతున్న కారణంగా 33/11 కేవీ వెలిదండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ కర్నపాపయ్య పల్లి ఫీడర్ కు సంబంధించి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందిని రైతులందరూ సహకరించాలని లింగాల మండలం ఏ ఇ రమేష్ బాబు తెలిపారు

# బాలమ్మ మృతికి రెడ్యం సోదరుల సంతాపం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఖాజీపేట మండలం, రావులపల్లె పంచాయతీ కుమ్మ రావులపల్లె గ్రామానికి చెందిన చెన్న ముక్కపల్లె మాజీ సర్పంచ్ తవ్వా రామిరెడ్డి మేనత్త తెదేపా నేత బోసిరెడ్డి పల్లెకు చెందిన పల్లె వెంకటరెడ్డి అత్త, మా సమీప బంధువు శ్రీమతి గంగిరెడ్డి బాలమ్మ ( 90సం) సోమవారం అర్ధరాత్రి మరణించారు. తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు మంగళవారం కుమ్మ రావులపల్లెలోని వారి స్వగృహంలో బాలమ్మ మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, సంతాపం ప్రక టించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి విషయాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వారి బంధువులు గంగిరెడ్డి శేఖర్ రెడ్డి, గంగిరెడ్డి కేశవరెడ్డి, పల్లె వెంకటరెడ్డి, తవ్వా శివ శంకర్ రెడ్డి, తవ్వా ఓబుల్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అంబలం పూజ



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి లో కుర్నూతల బ్యాంక్ సమీపం లో గోవిందు వెంకటేశు వారి కుమారులు గోవిందు నాగరాజు, గోవింద్ శ్రీకాంత్(స్టూడియో), గోవిందు సురేష్(ఫ్యాన్సీస్టోర్) వీరి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. పసుపులేటి రమణ గురుస్వామి పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి మొదట అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూలతో అలంకరించారు. అంబలం పూజలో అరటి మండపాలతో ఏర్పాటుచేసిన అంబలానికిప్రత్యేకపూలతోఅలంకరించారు.వినాయకస్వామి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్పస్వామి చిత్రపటాలకు ప్రత్యేకంగా అలంకరించారు.ఈ అంబలం పూజకు లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వీరబల్లి, సుండుపల్లి, రాయ చోటి నుండి స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం గోవిందు వెంకటేష్ వారి కుటుంబ సభ్యులు అన్న ప్రసన్నం( బిక్ష ) ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో గురుస్వామి వెంకటేశు ,గురుస్వామి గంగయ్య, గురు స్వామి రమణ, గురుస్వామి వేణుగోపాల్, గురుస్వామి బుజ్జి అయ్యప్ప స్వాములు ,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు



## చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** చెక్ బౌన్స్ కేసులో తిరుపతి జగన్నాథం అనే వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష విధించినట్లు న్యాయవాది బాలాజీ రెడ్డి తెలిపారు. తిరుపతి జగన్నాథ అనే వ్యక్తి బంద్రేవు దస్తగిరికి 2.9.2021 లో ఇరవై ఐదు వేల రూపాయలు చల్లని చెక్కు ఇచ్చినందుకు దస్తగిరి పోలీసులకు ఫిర్యాదులు కేసు నమోదు అయిందని ఈ మేరకు ఈ కేసుకు సంబంధించి మంగళవారం లక్కిరెడ్డిపల్లి సివిల్ కోర్టు నందు జడ్జి పైజూన్ తీర్పుఇచ్చినట్టున్యాయవాదితెలిపారు.శిక్షతోపాటుచల్లని చెక్కు సంబంధిం చినమొత్తాన్నితిరిగి ఇవ్వాల్సిందిగా తీర్పులో వెల్లడైనట్లు ఆయన తెలిపారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కడప జిల్లా, పోరుమామిళ్లలోనిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు జి సి పీరయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారుఈ కార్యక్రమంలో ప్రిన్సాల్ డాక్టర్ నరేష్ విధ్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భారతీయులందరూ రాజ్యాంగ స్పూర్తితో, మహా నీయుల ఆశయాల మేరకు ఐక్యంగా నడవాలన్నారు. కళాశాల ఆవరణం నుండి పోరుమామిళ్ల -బద్వేలు ప్రధాన రహదారి వరకు విధ్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, జయహో భారత రాజ్యాంగం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు,కళాశాల పిఆర్వోయంబడి ఈశ్వరయ్య విధ్యార్థులతో'రాజ్యాంగ ప్రవేశిక' ప్రతిజ్ఞ చేయిం చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులుడాక్టర్సులోచన, శివారెడ్డి, శ్రీధరమూర్తి, హరిబాబు, బాబు రవిచంద్ర,నరసింహా రెడ్డి, మల్లిఖార్జున, పర్వీన్, సబిత, గురమ్మ, మధుబాబు, శ్రీనువాసులు, రవిచంద్ర, పిడి నరసింహా రెడ్డి, జాకిర్, అల్లాబకాష్, సుధీర్, పుష్పలత,శివ ప్రసాద్ విధ్యార్థులు పాల్గొన్నారు.



## హంద్రీ-నీవా నీటితో మదనపల్లి ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేయాలి

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** హంద్రీ-నీవా నీటితో మద నపల్లి ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేయాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణం లోని నిమ్మనపల్లి క్రాస్ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను విడుదల చేశారని,ఆ నీటిని మదనపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మరియు బహుద ప్రాజెక్టులకు తరలించాలని తద్వారా మదనపల్లి పట్టణానికి త్రాగునీటి సమస్యను తీర్చాలని అధికారులు,ప్రజాప్రతినిధులకు సూచిం చారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నీటి విడుదలకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా మండు వేసవిలో మదనపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకి మొట్టమొదటిసారిగా నీళ్లు ఇచ్చారని,ఆ ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కింద న్నారు. అసంపూర్తిగా ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పూర్తి చేయడంలో అధికారులు,ప్రభుత్వం వైఫల్యం చెందారన్నారు.మొరవలు కట్టి స్కిల్ వేలు నిర్మిస్తేమదనపల్లిపట్టణానికి ఎప్పుడో చేసిన పైపులైన్లు ఉపయోగంలోకి వస్తాయని,గతంలో నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఓవర్ హెడ్ ట్యాంక్ దగ్గర కోట్లాది రూపాయలు విలువైన వస్తువులు చదులు పట్టి పాడైపోతున్నాయని,కొన్ని వస్తువులను దొంగలు తీసుకుపోతున్నారని వాటికి సరైన భద్రత లేకుండా ఉందని విమర్శించారు.పెద్దిరెడ్డి మంత్రి హోదాతో తన ప్రాంతం మీద తీసుకుంటున్నటువంటి శ్రద్ధ మదనపల్లి ప్రాంతం మీద కూడా పెట్టాలని చిప్పిలి వద్ద నీటిని వదిలితే బహుదా కాలువ ద్వారా వేంపల్లి,చిప్పిలి,మదనపల్లి పట్టణ ద్వారా ప్రవహించే బహుదా నదిలో నీరు వస్తే మదనపల్లి పట్టణ త్రాగినీటిబోర్లలోనీటిమట్టం పెరుగుతుందని తద్వారా త్రాగినీటి సమస్య కొంతవరకు పరిష్కార మవుతుం దన్నారు.నిమ్మనపల్లి మండలంలోని రాచివేటివారి పల్లి,మాచిరెడ్డి గారిపల్లి, ముష్టూరు, రెడ్డివారిపల్లి, అగ్రహారం,కొండయ్య గారి పల్లి మరియు నిమ్మనపల్లి గ్రామాల ద్వారా బహుదా నదిలో నీళ్లు కలుస్తాయని తద్వారా చుట్టుపక్కల వాయల్పాడు,చింతపర్తి దాకా భూగర్భ జలాల పెంపొందించి వ్యవసాయం బోర్లలో నీటిమట్టంపెరుగుతుందని,బాహుదాకాలువకు అను కునిఉన్నటువంటి కాలువల ద్వారా నీటితో చెరువులు నిండుతాయనితద్వారాకరువునుకొంతవరకు నివారిం చవచ్చుననితెలిపారు.ఈసమావేశంలోమాజీ మండల అధ్యక్షులుగ్రామకమిటీఅధ్యక్షులు బద్దెల రాజన్న, రాంబాబు,నవీన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.ఎస్.ఆర్ క్లబ్ వారు మంగళవారం ఆత్మహత్యల నివారణపై అవగా హన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వై.శ్రీధర్ రెడ్డి,డయా బెటాలజీడాక్టర్.సుజయ్ ఎన్.ఎమ్‌లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముందుగా ఎం.ఎస్.ఆర్ క్లబ్ వారు వివిధ స్కిట్లతో ఆత్మహత్య చేసుకోవడం ఎంత తప్పో వివరిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ వై.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓడిపోవడం తప్పు కాదు,విజయానికి అది ఓ మెట్టు మాత్రమే అని విద్యార్థులు గ్రహిం చాలన్నారు.కానీ మారుతున్న కాలానికితగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు, ఆర్థిక, వ్యక్తిగత, మానసిక ఇలా ఎన్నెన్నో కారణాలతో తనువు చాలిస్తు న్నారు.తమ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలను అంధకారంలోకి నెడుతుందనే విష యాన్నీ ప్రతి ఒక్కరు గ్రహిం చాలన్నారు. ఆత్మ హత్యల వల్ల నష్టాలు,అనంతర పరిణామాలు వివరిస్తే కొద్దిమేర వీటిని నివారిం చవచ్చున న్నారు.ఒకరు సూసైడ్ చేసుకుంటే దాని ప్రభావం దాదాపు 135 మందిపై పడుతుందని అమెరికన్లు చేసిన ఓ అధ్య యనంలో గతంలో వెల్లడైందని, ఆత్మహత్యల నివా రణపై అవగాహణ కల్పించేందుకు అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ సంఘం (ఐఏఎస్‌పీ) ఆధ్వ ర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ), ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య (డబ్ల్యూఎఫ్ ఎంహెచ్)ల సహకారంతో ప్రతి ఏటా సెప్టెంబర్ 10వ తేదీని ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.డాక్టర్.సుజయ్ ఎన్.ఎమ్ మాట్లాడుతూ రీసెర్చర్ల అధ్యయనం ప్రకారం,ఎవరైతే తాను ఇక బతకడం వేస్ట్ అని, పదేపదే ఆత్మహత్య గురించి మాట్లాడుతారో, తమకు తామే హాని చేసుకోవడానికి యత్నిస్తారో వారిలో ఆత్మ హత్య ఆలోచనలు ఉంటాయని,ఒంటరితనాన్ని ఇష్టపడతారన్నారు.ప్రతి




సందర్భంలోనూచికాకు పడటం,ఇతరులతో మాట్లాడ కుండా ఏకాకిగా ఉండాలనుకుం టారు.తాము చేసే ప్రతిపనిలోనూ అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిద్రలేమితో బాధపడటం మరియు జీవితంలో తనకు కావాల్సింది ఏదీ దక్కలేదని పదేపదే ప్రస్తావించడం లాంటి లక్షణాలు కనిపిస్తే ఆ వ్యక్తులు ఆత్మహత్య ఆలోచనలు చేస్తున్నారని గ్రహించాలి.ఇవి గ్రహించిన తమ తోటి విద్యార్థిలు ముందుగా ఆ విద్యార్థి గురించి వారి తల్లిదండ్రులకుచెప్పడమో, లేదా తమ అధ్యాపకులకు చేపడమో చేయాలనీ ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో ఇంటర్ నేషనల్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి,ఎం.ఎస్.ఆర్ క్లబ్ కో-ఆర్డినేటర్ షాహీద్ అహ్మద్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే వైసీపీ ధ్యేయం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధే వైసీపీ ధ్యేయమని వైసీపీ ధ్యేయమని ఎంపీపీ శేఖర్ యాదవ్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలని కార్యక్రమం మంగళవారం ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి సచివాలయం 3 సచివాలయం లో జరిగిన కార్యక్రమంలో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజ లతో జగనన్న ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి అభివృద్ధి గురించి వివరించారు. కే3 సచివాలయ పరిధిలో దాదాపు 42 కోట్ల 40 లక్షల రూపాయల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని, గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో వైసీపీ ముఖ్య పాత్ర పోషించిందని, అర్హులందరినీ లబ్ధిదారులుగా గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఓబయ్యాయాదవ్, సచివాలయ కన్వీనర్లు కుమార్, సుధాకర్, పూసల సంఘం అధ్యక్షుడు రమణ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్, శేఖర్, సుమన్ పాల్గొన్నారు.

## టిడిపి అంటేనే బీసీల పార్టీ

: -రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చంద్ర

కలికిరి మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ అంటేనే బీసీ ల పార్టీ అని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నాడు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 75, 760 కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారని, ఆదరణ పథకం కింద బీసీలకు ఇచ్చే సంక్షేమ పథకాలు రద్దు చేసి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అదే టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చి బీసీలను కులవృత్తి చేసుకునే వారిని ఆదరించారని, బీసీ రిజర్వేషన్ 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 1600 పై చిలుకు రాజ్యాంగ పదవులు బీసీలకు దూరం చేసింది వైయస్సార్ పార్టీ కాదా అని,13 బిసి భవనాల నిర్మాణం నిలిపివేశారని, 30 పైచిలుకు బీసీ పథకాలు రద్దు చేశారని, అనేకమంది బీసీ పెద్ద లీడర్లు కార్యకర్తలపై అక్రమ కేసులు దాడులు జరిగాయని, మా బీసీలు అని చెప్పుకునే జగన్ బీసీలకు ఎక్కడైనా ఒక ఉన్నత పదవి నైనా ఇచ్చారా? కేవలం తన సొంత సామాజిక అభివృద్ధి లక్ష్యంగా పదవులు కట్టబెట్టారని విమర్శించారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని గొప్పగా చెప్పుకునే ఈ ముఖ్యమంత్రి కార్పొరేషన్ చైర్మన్లు నాలుగు సం వత్సరాలుగా కేవలం ఉత్సవిగ్రహాలుగా మిగిలి



పోయారాని,ఒక్కరూపాయి నిధులు కూడా ఇవ్వలేదని అదే గత ప్రభుత్వంలో రజక, చేనేత, గౌడ, కళ్ళు, గీత మరియు ఎం బి సి కులాలకు వారి వారి వృత్తికి అనుగుణంగా రాయితీలు కల్పించి తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక నానుడికి నిజంగా నిధులు కేటాయించి ప్రోత్సహించారని అన్నారు.

# డిసెంబర్ నెలలో బాలీవుడ్, టాలీవుడ్ సినీ తారలతో సెలబ్రిటీ క్రికెట్ వేడుక...



**కడప మేజర్ న్యూస్:** డిసెంబర్ నెల ఆఖరిలో కడపలో సెలబ్రిటీ క్రికెట్ మ్యాచ్ జరుపనున్నట్లు చారిటబుల్ క్రికెట్ క్లబ్ చైర్మన్ షకీల్ సాబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చారిటబుల్ క్రికెట్ క్లబ్ చైర్మన్ షకీల్ సాబ్ మాట్లాడుతూ కడపలోని వై ఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో బాలీవుడ్ మరియు టాలీవుడ్ హీరోలతో కలిపి ఒక చారిటీ క్రికెట్ మ్యాచ్ ని జరపనున్నామని తెలిపారు. సేవ్ నో నీడ్ డ్రక్స్ పేరుతో ఈ చారిటీ క్రికెట్ మ్యాచ్ జరుగుతుందని వారు తెలిపారు. 2011 సంవత్సరం నుండి తాము ఈ విధంగా బాలీవుడ్ మరియు టాలీవుడ్ నటులతో ఇలాంటి చారిటీ క్రికెట్ మ్యాచ్ లను జరిపిస్తున్నామని వారు తెలిపారు. గత 3 సంవత్సరాల నుండి కడపలో ఈ చారిటీ మ్యాచ్ సినీ తారులతో జరపాలని అనుకున్నప్పటికీ సమయం దొరకలేదని ఈ అవకాశం ఇప్పటికి కుదిరిందని వారన్నారు. డిసెంబర్ నెలలో స్టేడియంలో ఫ్లడ్లైట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్నారని ముఖ్యమంత్రి ఫ్లడ్ లైట్ల ను ప్రారంభించిన తర్వాత స్టేడియంలో





సినీ తారల క్రికెట్ మ్యాచ్ ఉంటుందని వారు తెలిపారు. కడప స్టేడియం లో జరిగే ఈ సినీ తారల చారిటీ క్రికెట్ మ్యాచ్ ఫ్లడ్ లైట్ ల లో జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్కరు క్రికెట్ అభిమానులు సినీ తారల అభిమానులు ఈ క్రికెట్ మ్యాచ్ లు కు హాజరు అవ్వాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం స్టేడియంలో ఏర్పాట్లను ఏసీఏ సీఈఓ వెంకట శివారెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు భరత్ రెడ్డి చారిటబుల్ క్రికెట్ క్లబ్ చైర్మన్ సినీ నటులుఖయ్యూమ్,మధు తదితరులు పరిశీలించారు.

# మల్లెలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రొద్దుటూరు ప్రజలు వర్ధిల్లాలి



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** మల్లెలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక మేదర వీధిలో జరుగుతున్న 37వ మల్లెలమ్మ బోనాల జాతర మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లెలమ్మ తల్లి మహిమగల దేవతని, బోనం, బలి సమర్పించిన భక్తుల కోర్కెలు తీర్చే అభీష్ట ప్రధాయని అని వివరించారు. ఆ తల్లి దీవెనలు ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రజలందరిపై వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 11వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు మేదర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం : అశ్వమేధ వాహనంపై ఊరేగిన హరిహరసుతుడు

– సాంప్రదాయ దుస్తులలో దీపం పట్టుకున్న మహిళలు, విచిత్ర వేషధారణ,అగ్నిగుండ ప్రవేశం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రామనపల్లి గ్రామంలో మంగళవారం హరిహరసుతుడు శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అలంకరణలతో పాటు మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామోత్సవంలో మహిళలు సాంప్రదాయ దుస్తులలో దీపాలు వెలిగించి ద్వీప కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాములు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. కన్నె స్వాములు కలశంతో పురవీధులలో తిరిగారు. అలాగే విచిత్ర వేషధారణలో కరసాము ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామోత్సవంలో అయ్యప్ప స్వామి గ్రామంలోని పురవీధుల గుండా అశ్వమేద వాహనంపై ఊరేగింపుగా రాగా గ్రామస్తులు స్వామివారికి కాయ కర్పూరం





అందజేశారు. అనంతరం రాత్రి అయ్యప్ప స్వామి భక్తులు,గ్రామస్తులు అగ్నిగుండం ప్రవేశం చేశారు.అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.అయ్యప్ప స్వాములకు గ్రామస్తులకు (బిక్ష) అన్నప్రసాదము ఏర్పాటు చేశారు.

# సర్వమతాల సంస్కృతీ ప్రతీక కడప అమీన్ పీర్ పెద్దదర్గా...

**కడప మేజర్ న్యూస్ :** కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.భగవంతుడిదయతోవర్షాలుసంవృద్ధిగాకురిసి రైతులు, ప్రజలందరూసుఖసంతోషాలతోఉండాలనిఆకాంక్షించారు. దర్గా పీఠాధిపతి శ్రీఆరీపుల్లాహుసేనీ ఆశీస్సులును, గురువుల ఆశీస్సులును శ్రీకాంత్ రెడ్డి పొందారు.



# కడప ఆమీన్ పీర్ దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి, మేజర్ న్యూస్:** కడప ఆమీన్ పీర్ పెద్ద దర్గా గంధం, ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై పిఠాధిపతి హజరత్ ఖ్వాజ సయ్యద్ షా ఆరిఫుల్లా మహ్మద్ మహ్మదుల్ హుస్సేన్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొంది పీఠాధిపతి కి శాలువ కప్పి సన్మానం చేశారు. రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ఆ తరువాత దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



# వేపరాల వాసుల నేతృత్వంలోకాశీలో జ్యోతి మహోత్సవాలు

**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్ :** మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన నేతన్న,బిజెపి నాయకులు కాటా బాలయ్య ఆధ్వర్యంలో ,కాశీ ప్రయాగ,అయోధ్య లను 121సార్లు యాత్ర చేసిన శీలా ఆది నారాయణ నేతృత్వంలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. చౌడమ్మ దేవత మహిమలను కాశీలో సైతం తెలిపిన అపురూప సంఘటన జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మవరం వారి కోరిక మేరకు అమ్మవారి జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించి కడప జిల్లాను,అమ్మవారి మహత్యాలను కాశీ వాసులకు పరిచయం చేశారు.బిజెపి నాయకుడు,చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు అయిన కాటా బాలయ్య తన మిత్రబృందంఅయినకే.సీతా రామయ్య,యు.శ్రీనివాసులు, ఎ.బాబు, ఎస్. పవన్ కుమార్,కే.వెంకటేష్, పి.నాగరాజు, పి.శ్రీనివాసులు, జి.రంగప్ప, జి. రామ్మోహన్,జి. తిలక్,కే.రామ్మోహన్,యు.శ్రీనివాసులు, కే.వెంకట రాముడు,కే.రామయ్య,జి.వెంకటేష్,యు.శివయ్య,పిశివశంకర్,పి.సురేంద్ర, పి.చౌడయ్య, కే.వెంకటేశులు.టి.శీను లతో కలసి కాశీ యాత్ర నిర్విఘ్నంగా చేశారు.



# ఆర్య వైశ్య యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మన ఊరు - మన దుకాణం

**ప్రొద్దటూరు మేజర్‌న్యూస్ :** నేటి వ్యాపార పరిస్థితుల రీత్యా స్థానిక వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఒక మంచి కార్యక్రమానికి ది ప్రొద్దుటూరు ఆర్య వైశ్య యువజన సమాఖ్య శ్రీకారం చుట్టింది. మన ఊరు – మన దుకాణం అనే పేరుతో వ్యాపారస్థులందరిది ఒకే కులము అనే నినాదముతో అధ్యక్షుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందులో బాగాంగా అధ్యక్షుడు గాజులపల్లె అభినయ్, కార్యదర్శి తల్లం సందీప్ లు ఆన్లైన్ షాపింగ్ ని వీలున్నంత వరకు తగ్గించి, స్థానిక వ్యాపారాలను – వ్యాపారస్తులనుఎక్కువగాప్రోత్సహిం చవలసిందిగా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. అదే మేరకు ప్రతీస్థానికదుకాణాలకు మన జనం – మన బలం, మన ఊరు – మన దుకాణం అని ఒక స్టికర్ ని రూపొందించారు. మనం బాగుంటే మన ఊరు బాగుంటుంది, మరి మనమూ బాగుండాలి అంటే మనవ్యాపారాలుకూడా బాగుండాలి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసికెళ్తున్నారు.ఇది ఇలా ఉండగా సోషల్ మీడియా లో ఇప్పటికే ఈ కార్యక్ర మానికి అటు వ్యాపార్శుల నుంచి ఇటు ప్రజల నుంచి మంచి ఆదరణ మరియు ప్రతిస్పందన లభించిందన్నారు.

మన జనం - మన బలం
ది ప్రొద్దుటూరు ఆర్యవైశ్య యువజన సమాఖ్య
8886828928
మన ఊరు - మన దుకాణం

# ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు 6వ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రియతమ శాసనసభ్యులు శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొని అక్కడికి విచ్చేసిన వార్డులోని ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి అవార్డుకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది క్లుప్తంగా వివరించి సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన వైయస్ఆర్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు 6 వార్డు కౌన్సిలర్ జయంతి వైఎస్ ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి శ్రీ పోరెడ్డి నరసింహారెడ్డి కన్వీనర్ శ్రీ కాకర్ల నాగ శేషారెడ్డి పట్టణ అధ్య క్షుడు శ్రీ కామిశెట్టి బాబు అధ్యక్షురాలు శ్రీమతి కోనేటి సునంద వార్డు వైఎస్ఆర్సిపి



నాయకులు పంగ సురేష్ యాదవ్ సుధాకర్ సుబ్బ రాయుడు మున్సిపల్ కౌన్సిలర్లు కో.ఆప్షన్ సభ్యులువార్డువైఎస్ఆర్సిపి నాయకులు వాలంటీర్లు, గృహసారదులుసచివాలయకన్వీనర్లు పాల్గొన్నారు..

సూర్య
www.suryaa.com
బుధవారం
29 నవంబర్ 2023

## సర్వమతాల సంస్కృతి... అమీన్ పీర్ దర్గా

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ భాష



**కడప, మేజర్ న్యూస్ :** అమీన్ పీర్ దర్గా సర్వమతాల సంస్కృతీ ప్రతీకగా వెలుగొందుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ భాష అన్నారు. పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిఎస్.బి అంజాద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, దర్గా పీఠాధి పతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని,నగర ప్రముఖులు, తెదేపా నాయకులు, తదితరులు అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్నారు.వీరితో పాటు మత సామరస్యాన్ని పాటిస్తూ అన్ని మతాలకు చెందిన హిందూ, ముస్లిం, క్రైస్తవుల గురువులు, మత పెద్దలు దర్గా ఉరుసు మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఉరుసు సందర్భంగా పెద్ద దర్గాను విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు. ఆధ్యాత్మిక సంపదకు, భక్తి శ్రద్ధలకు నిలయమైన పెద్ద దర్గాలో దేశంలో నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పీరుల్లా హుస్సేన్ సాహెబ్ వారిని స్మరించుకుంటూ పెద్ద దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు.

# మాట తప్పని మడమ తిప్పని కుటుంబం వైఎస్ కుటుంబం

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : జగనే ఎందుకు కావాలంటే సభలో మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రసంగించిన ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి రాజంపేట పట్టణంలోని మన్నూరు సచివాలయం నందు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో చదువుకున్నవిద్యార్థులను,రైతులను, మహి ళలను కలిసి వారు చెప్పిన సలహాలు సూచనలను ప్రకారం ముఖ్యమంత్రి అయిన తర్వాత సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో అభివృద్ధి పాలన చేపట్టారన్నారు.మాట తప్పని మడమ తిప్పని కుటుంబం వైఎస్ కుటుంబమన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో మంచి కార్యక్రమాలను తీసుకోచ్చారన్నారు. రాష్ట్రంలో వాలంటీర్ల వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వాలంటరీ వ్యవస్థ ఉండాలంటే మరో సారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలన్నారు.మన్నూరు సచివాలయానికి గాను లబ్దిదారులకు 27 కోట్ల 47లక్షలు లబ్ది చేకూరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డును ప్రారంభించారు.అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు కృష్ణారావు యాదవ్ రాజపేట పట్టణ జిసిఎస్ కన్వీనర్ వడ్డే రమణా రాజంపేట వార్డు కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్ , శేఖర్ రెడ్డి నవీన్ శెట్టి రఘురాం రెడ్డి , సుబ్రహ్మణ్యం రెడ్డి మసూద్ మధు నాగరాజు నర్సారెడ్డి సుబ్బరాయుడు శ్రీరాములు ,ఎంపిటిసి బాబు , సునీల్ వాలంటీర్లు గ్రామ సచివాలయం సిబ్బంది గృహ సాధువులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదను నుంచి ప్రజలను కాపాడండి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ఎంపీజే ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు.ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష మాట్లాడుతూ స్థానిక వైఎంఆర్ కాలనీలోని మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి వీధి,గౌతమ్ హైస్కూల్,లేపాక్షి కాలేజ్, విజ్ఞాన్ కాలేజ్, ప్రభుత్వ పాఠశాలలకు పోయే ప్రజలతో నిత్యం ఈ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. అదే సమయంలో ఈ ప్రాంతంలో కుక్కలు గుంపులు గుంపులుగా వచ్చి జనాలను కరుస్తున్నాయి. మహిళలు చిన్నారులు పెద్దలు వృద్ధులు అందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే చర్యలు తీసుకుని కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కమిషనర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రవి, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.